మహా సిటీ
నమస్తే NRI .నెట్
The Global Digital Telugu News Paper for NRI's
జనవరి, 2026 సంపుటి 15 , సంచిక 8
www.namastenri.net
North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc



ASBL LOFT

LUXURY 3 BHKs AT ₹ 1.94 Cr

# EVERYDAY LIVING MADE EASY

A NEIGHBOURHOOD EFFORTLESSLY CONNECTED WITH REST OF THE CITY

## Nearby Landmarks

- LARGEST GOOGLE OFFICE
- LARGEST AMAZON OFFICE
- CONTINENTAL HOSPITAL
- WIPRO CIRCLE
- KEYSTONE INTERNATIONAL SCHOOL
- MYSCAPE JUNCTION




20+ IT Parks

8+ International Schools

11+ Entertainment Zones

| 5 mins from | 10 mins from | 15 mins from | 30 mins from |
|---|---|---|---|
| ORR, ISB Road & Wipro Circle | Hitec City | Raidurg Metro Station | Airport |

080 471 09111

https://asbl.in/loft

TS RERA: P02400006761

మహా సిటీ

# నమస్తే NRI.నెట్

The Global Digital Telugu News Paper for NRI's

జనవరి, 2026 సంపుటి 15 , సంచిక 8

www.namastenri.net

North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc




గుంటూరులో ఘనంగా మూడవ ప్రపంచ తెలుగు మహాసభలు 8వ పేజీలో...




టిటిఎ 10వ వార్షికోత్సవ వేడుకలకు భారీ స్పందన 12వ పేజీలో...



మేడారం మహాజాతరకు భారీ ఏర్పాట్లు 9వ పేజీలో...





సంక్రాంతికి భారీ చిత్రాల రిలీజ్‌లు...హిట్టయ్యే చిత్రాలు ఎన్ని? 17వ పేజీలో...



'ఆటా' వేడుకలు 2025 విజయవంతం 10వ పేజీలో...




వైభవంగా నాట్స్ జానపద సాంస్కృతిక సంబరాలు 13వ పేజీలో...


LAKESCAPE™
RERA NO. P02400005724
CANDEUR
Build with Honesty
Where everyday living feels like a Quiet Retreat
47 Floors
Towering Community
3 & 3.5 BHK
Luxury Apartments
1,909 - 2,416
Sq. Ft.
₹1.7 Cr*
Onwards
Next to
Chirec International School
T&C Apply*
1,00,000 Sq. Ft. Grand Clubhouse - G+11 Floors
Clubhouse Amenities:
• Kids' Pool
• Spa & Salon
• Yoga & Aerobics Studio
• Indoor Games
• Mini Theatre
• Gym and Sauna
• Mini Banquet Hall
• Pre-Primary School
• Family Restaurant
• Swimming Pool
• Suites and Terrace Garden
• Grocery Store
• Pharmacy
• Doctor's Room
• ATM
Outdoor Fitness Zone
Outdoor Games Arena
Enquire For More:
+91 81110 71116
Kondapur, Hyderabad
A rare blend of calm surroundings and city convenience
Scan for Website


Skyline
CANDEUR
Build with Honesty
THE
ONE
ABOVE
South India's
Tallest Residential
Towers
TS RERA No.: P02400005946
59
FLOORS
4 BHK
SKY VILLAS
FROM
6,520-11,999
SQ. FT.
Financial
District
8.47 CR*
Onwards
Contact: +91 80966 99699

మహా సిటీ
RNI APTEL/2010/34498
Voume:15 Januray : 2026 Issue:8

Chief Editor, Printer, Publisher
**Kalidevi Subba Rayudu**
mahacityeditor@gmail.com

Associate Editor
**Kalidevi Madhavi**

Manager Advertising
**K Pavan Kumar**
**M Venkat Rao**

Production
**Gokul Grapixs**
gokulgrapixs@gmail.com

**MAHA CITY**
D.No.22. Flat 101,
Madhuranagar, Ameerpet
Hyderabad-38

Printer
**Karshak Art Printers**
Vidya Nagar, Hyderabad-44

# ప్రపంచ తెలుగు మహాసభలకు హాజరైన మారిషస్ అధ్యక్షుడు



గుంటూరులో మూడో ప్రపంచ తెలుగు మహాసభలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్ అధ్యక్షతన జరుగుతున్న ఈ మహ సభల్లో మారిషస్ దేశ అధ్యక్షుడు ధరమ్ బీర్ గోకుల్ పాల్గొన్నారు. నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. ధరమ్ బీర్ గోకుల్‌ను అశ్వరథంపై మహా సభల ప్రధాన వేదిక దగ్గరకు తీసుకెళ్లారు. అనంతరం సభలో ధరమ్ బీర్ గోకుల్ మాట్లాడారు. ప్రపంచంలో 50 దేశాల్లో తెలుగు మాట్లాడేవారు ఉన్నారని గోకుల్ చెప్పారు. తెలుగు మహాసభలు, భాష, నాగరికతను మాత్రమే కాకుండా, ఆధ్యాత్మిక వారసత్వాన్ని నిర్వహించుకునే విధంగా ఉన్నాయన్నారు. తెలుగు మహాసభల నిర్వహణ ఆంధ్ర సారస్వత పరిషత్తు దూరదృష్టికి నిదర్శనం అని చెప్పారు. తెలుగు భాష సంస్కృతిని ప్రాంతీయ వారసత్వాన్ని ప్రపంచానికి మార్గదర్శకం గా నిలిపారన్నారు. భారత్‌లో తెలుగు మూడో అత్యధిక మంది మాట్లాడే భాషగా ఉందన్నారు.తెలుగు భాష సంస్కృతృతి ప్రవాసుల అంతర్భాగంలో ఉందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఉగాది పండుగకు ఎంత ప్రాముఖ్యం ఉంటుందో, మారిషస్‌లో కూడా అంతే ప్రాముఖ్యం ఉందని ధరమ్ బీర్ గోకుల్ పేర్కొన్నారు. అక్కడి ప్రజలు కూడా ఎంతో వైభవంగా ఉగాదిని నిర్వహించుకుంటారని, మారిషస్‌లో సెలవు దినంగా ఉందని చెప్పారు.

మహాసభ తెలుగు ప్రవాసుల గుర్తింపును తెలుపుతోంది. ఇది ఖండాల మధ్య అనుసంధానం పెంపొందిస్తోంది. ఇక్కడ జరిగిన చర్చల ఫలితాలు ప్రపంచ వ్యాప్తంగా తెలుగు గుర్తింపును బలపరుస్తాయి. భారత్, మారిషస్‌ల మధ్య సంబంధం ఉమ్మడి చరిత్ర, విలువలతో కలిగి ఉంది. పూర్వీకులు భారత పుణ్యభూమి నుంచి వచ్చి భాషలను పరిరక్షించారు. సంప్రదాయాలను కాపాడి తరతరాల పాటు వాటిని కొనసాగించారు అని అన్నారు.

# కొండగట్టు ఆలయ అభివృద్ధికి సమష్టి కృషి...పవన్ కళ్యాణ్

కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి సమష్టిగా కృషి చేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. మా ఇలవేల్పు ఆంజనేయ స్వామికి సేవ చేసుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను. కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ గిరి ప్రదక్షణ మార్గాన్ని కూడా సాకారం చేద్దాం. అందరూ పూనుకొని స్వామి వారి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేద్దామని ఆయన చెప్పారు. త్వరలోనే కొండగట్టు ఆలయంలో మరిన్ని అభివృద్ధి పనులు జరగాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పనులు స్వామి వారి ఆదేశంగా భావిస్తున్నానని చెప్పారు. బలమైన సంకల్పంతో చేపట్టిన పనికి తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు తగిన సహకారం: అందించినందుకు ఆనందంగా ఉందన్నారు. కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానంలో తిరుమల తిరుపతి దేవస్థానం నిధులు రూ.35.19 కోట్లతో వసతి సముదాయం, దీక్ష విరమణ మండపం నిర్మాణాలకు పవన్ కళ్యాణ్ శంకుస్థాపనలు చేశారు. 2024 ఎన్నికల ముందు వారాహి యాత్ర ప్రారంభ సమయంలో కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారి దర్శనానికి పవన్ కళ్యాణ్ వచ్చినపుడు ఆలయంలో వసతి సముదాయం, దీక్ష విరమణ మండపం అవసరాన్ని ఆలయ అధికారులు, పండితులు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకొచ్చారు. సుదూర ప్రాంతాల నుంచి స్వామి వారి దర్శనానికి వస్తున్న భక్తులు, ఆంజనేయస్వామి మాల ధరించి వస్తున్న స్వాములు పడుతున్న ఇబ్బందులను చెప్పారు. దీనిని దృష్టిలో పెటుకొని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పవన్ కళ్యాణ్ చొరవతో టీటీడీ ధార్మిక మండపాల నిర్మాణాల నిమిత్తం వెచ్చిస్తున్న నిధుల నుంచి రూ.35.19 కోట్లను కొండగట్టు ఆలయంలో సత్రం, దీక్షల విరమణ మండపాలను నిర్మించేలా కేటాయించింది. ఈ నిధులతో మొత్తం 96 గదుల వసతి సముదాయం, 2 వేల మంది భక్తులు దీక్షలు విరమించేలా అతి పెద్ద మండపం అందుబాటులోకి రానున్నాయి.









CRE CRESCENT
Rera No.P02500004515
CANDEUR
Build with Honesty
WHERE WORLD-CLASS LUXURY MEETS
THE WARMTH OF NATURE
50 FLOORS
OF CALM CRAFTED FOR YOU
T&C APPLY*
5 ICONIC
TOWERS
3 BHK
LUXURY HOMES
1824 - 2656
SQ. FT.
EV CHARGING
PROVISION FOR ALL APARTMENTS
1.85 CR*
ONWARDS
HANDOVER STARTING SOON
CLUB CRESCENT
Clubhouse Amenities:
• Table Tennis
• Billiards
• Yoga Room
• Steam & Sauna Room
• Restaurant
• Conference Room
• Gym
• Home Theater
• Barbecue Zone
• Indoor Swimming Pool
• Spa & Saloon
• Work Stations
• Grand Entry
• Aerobic & Dance Room
Scan for Website
Enquire For More:
+91 7997 555 555
Serilingampally, Hyderabad
A rare blend of calm surroundings and city convenience

# గుంటూరులో ఘనంగా మూడవ ప్రపంచ తెలుగు మహాసభలు




తెలుగు భాషాభిమానులు ఎంతో ఆత్రుతగా ఎదురు చూసిన మూడవ ప్రపంచ తెలుగు మహాసభలు జనవరి 3-5 వరకు గుంటూరు శివారులో శ్రీ సత్యసాయి ఆధ్యాత్మిక కేంద్రంలో జరిగాయి. ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రీనివాస కల్యాణంతో తెలుగు మహాసభలకు ప్రారంభమయ్యాయి.

ఈ మహాసభలకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భాషాభిమానులు తరలి వచ్చారు. పొరుగు రాష్ట్రాల్లో , దేశాల్లో ఉన్న తెలుగు సంఘాల ప్రతినిధులు కూడా హాజరయ్యారు. జనవరి 3 నుంచి 5వ తేదీ వరకు తెలుగు మహాసభలు జరిగాయి. చివరి రోజు జనవరి 5వ తేదీ సాయంత్రం జరిగిన సమాపనోత్సవానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ, వచ్చే ఆరు నెలల్లోనే ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో వేలాది మంది పిల్లలు కవితలు, కథలు, నవలలు, ఇతర ఖండకావ్యాలు రాసేలా వారిని తీర్చిదిద్దుతామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి ఎమ్మెల్యే తెలుగు మహాసభల్లో పాల్గొనాలని కోరారు.

తెలుగు మహాసభలకు విదేశాల నుంచి కూడా భారీగా భాషాభిమానులు తరలి వచ్చారు. తాము మాతృభూమికి దూరమయ్యాము కానీ, మాతృభాషను దూరం చేసుకోలేదని తెలిపారు. తమ పిల్లలకు రామభజనలు, కీర్తనలు నేర్పిస్తున్నామని తెలిపారు. మారిషస్ ప్రభుత్వం ఉగాదికి అధికారికంగా సెలవు ప్రకటించిందని ఆ దేశం నుంచి తరలి వచ్చిన బృందం తెలిపింది. ప్రధాన వేదికపై తెలుగు తల్లి విగ్రహంతో పాటు, శ్రీ వేంకటేశ్వర స్వామి ప్రతిమ, ఎన్టీఆర్ విగ్రహాలు ఏర్పాటు చేశారు. ఇవి సభా వేదికకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా తెనాలి కళాకారులు రూపొందించిన ఇనుము శిల్పాలు సందర్శకులను విపరీతంగా ఆకర్షించాయి. తెలుగు మహాసభలకు హాజరైన వారికి నోరూరించే ఆంధ్రా వంటకాలను వడ్డించారు. ఈ వేదిక మీదుగా కేవలం తెలుగు భాష గురించి మాత్రమే కాక, చారిత్రక, వారసత్వ సంపదతో పాటు విజ్ఞాన సర్వస్వాన్ని ఒకే చోటకు తీసుకొచ్చి, నేటి తరం యువత, పిల్లలకు పరిచయం చేశారు. ఈ మహాసభలకు మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని తమ సందేశాన్ని అందించారు వారిలో మాజీ ఉప రాష్ట్రపతి శ్రీ యం. వెంకయ్య నాయుడు, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్ వి రమణ హాజరయ్యారు

మూడు రోజుల తెలుగు మహాసభలు విజయవంతంగా ముగిశాయి.

**మాతృ భాష మన మూలాలకు సంకేతం: ప్రపంచ తెలుగు మహాసభల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు:**



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గుంటూరులో జరుగుతున్న 3వ ప్రపంచ తెలుగు మహాసభల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, తెలుగు మహాసభల ప్రతినిధులు ఆయనకు స్వాగతం పలికారు. మాతృ భాష మన మూలాలకు సంకేతమని , ఆంగ్లం అవసరమే కానీ మాతృభాష ను మరచిపోతే మనల్ని మనం కోల్పోయినట్లే అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు గుంటూరులో నిర్వహిస్తున్న తెలుగు మహాసభల్లో సిఎం మాట్లాడారు. తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని చాటి చెప్పిన నందమూరి తారక రామారావు గారి పేరును ఈ వేదికకు పెట్టడం ఆనందంగా ఉందని అన్నారు. తెలుగు భాషకు ఘనమైన చరిత్ర వుందని వందలాది భాషలు వున్నా మన దేశంలో 6 భాషలకే ప్రాచీన హోదా వచ్చింది. ప్రపంచంలో దాదాపు 10 కోట్ల మంది తెలుగు మాట్లాడుతూ ఉన్నారు .ఈ తెలుగు మహాసభలకు 40 దేశాలనుండి ప్రతినిధులు వచ్చారని ఇలాంటి మహాసభలు తెలుగు బాషా పరిరక్షణకు ఉపయోగపడతామని అన్నారు. గిడుగు రామ్మూర్తిని తెలుగు జాతి ఎప్పటికీ మరువదని అన్నారు. నేను తెలుగు వాడిని నాది తెలుగుదేశం అని చెప్పిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్. ఇప్పుడు ఉన్న టెక్నాలజీతో తెలుగు భాషను సులువుగా కాపాడుకోవచ్చు .కొత్త తెలుగు యాప్ వచ్చాయి. పొట్టి శ్రీరాములు పేరుతో 1985లోనే తెలుగు యూనివర్సిటీని ఎన్టీఆర్ తీసుకొచ్చారు. ఇప్పుడు రాజమహేంద్రవరంలో తెలుగు యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామని చంద్రబాబు అన్నారు.

**తెలుగు రాష్ట్రాల్లో పరిపాలనా భాషగా తెలుగు అమలు చేయాలి : వెంకయ్యనాయుడు**



గుంటూరులో మూడవ తెలుగు మహాసభల్లో మాజీ ఉప రాష్ట్రపతి శ్రీ యం.వెంకయ్య నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొప్పవారంతా తమ మాతృభాషలో చదువుకొనే ఉన్నత స్థానాలకు చేరుకున్నారని తెలిపారు. తెలుగు భాషను సజీవంగా ఉంచేందుకు ఎంతో మంది కృషి చేశారని కొనియాడారు. చాలా మంది మహనీయులు తెలుగు భాష ఉన్నతి కోసం శ్రమించారు. తెలుగువారు అయ్యుండి తెలుగు మాట్లాడకపోతే ఏదో లోపం ఉన్నట్లే లెక్క. అమ్మ అంటే అంతరాళం నుంచి వస్తుంది. అదే మమ్మీ అంటే నోటి నుంచి మాత్రమే వస్తుంది. మాతృభూమిని, మాతృదేశాన్ని, మాతృమూర్తిని మరచినవారు పరిపూర్ణ మానవుడు కాదు. ఈ తరంలో తెలుగు భాష నేర్చుకోవాల్సిన అవసరం లేదని తల్లిదండ్రులు భావిస్తున్నారు. గుడి, బడి, అమ్మ ఒడిలో మాతృభాషనే మాట్లాడాలని అన్నారు.

**తెలుగు భాష పరిరక్షణకు కార్యాచరణ కావాలి: మాజీ సీజేఐ జస్టిస్ ఎన్. వి. రమణ**

మాతృభాషపై పారిశ్రామిక, వ్యాపార శక్తుల దాడి జరుగుతోందని,



ప్రపంచీకరణ పేరుతో ఆంగ్లభాష ప్రవేశం జరుగుతున్నదని వీటి నుంచి తెలుగు భాషను విముక్తి చేయాలని లేకుంటే మళ్లీ బానిసలం అవుతామని 3వ ప్రపంచ మహాసభల్లో మాజీ సీజేఐ జస్టిస్ ఎన్ వి రమణ అభిప్రాయపడ్డారు.

ప్రజాభిమానులు ,భాషాభిమానులు తెలుగు భాష పరిరక్షణకు పోరాడాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్. వి. రమణ స్పష్టం చేశారు. మాతృభాషలో చదువుకో లేని దుస్థితి తెలుగు రాష్ట్రాల్లో ఉంది. దీనిపై దీర్ఘకాలికంగా పోరాటం చేయాలని ఆయన సూచించారు. రాజకీయ పార్టీలు చిత్తశుద్ధితో పని చేయాలని అన్నారు. మేము ఏ భాషకు వ్యతిరేకం కాదు, ఎన్ని భాషలు నేర్చుకుంటే అంత మంచిది. తెలుగు భాష గొప్పతనాన్ని మాత్రం కాపాడాలని కోరారు.





# మేడారం మహాజాతరకు భారీ ఏర్పాట్లు

తెలంగాణలో ప్రతిష్టాత్మకమైన ములుగు జిల్లాలోని మేడారం మహా జాతరకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. మరి కొన్ని రోజుల్లో వన దేవతల జాతర ప్రారంభం కాబోతుంది. నాలుగు రోజుల పాటు జరిగే మహా జాతరకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాక... పొరుగు రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వస్తారు. మేడారం మహాజాతరను తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. జాతర కోసం భారీ ఎత్తున నిధులు కేటాయించి జాతర జరిగే ప్రాంతంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో కూడా అభివృద్ధి పనులు చేపడుతోంది. ప్రస్తుతం ఈ పనులు వేగవంతం అయ్యాయి. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం మేడారం జాతర మీద ప్రత్యేక దృష్టి సారించింది. ఆసియాలోనే అతి పెద్ద గిరిజన జాతరగా ప్రఖ్యాతి గాంచిన మేడారంలో శాశ్వత ప్రతిపాదికన అభివృద్ధి చేయడానికి రేవంత్ సర్కార్ ముందుకు వచ్చింది. ఇందుకోసం గతంలో ఎన్నడూ లేనివిధంగా రూ.251 కోట్ల రూపాయల భారీ బడ్జెట్ కేటాయించింది. ఈ మొత్తంలో మేడారంలో శాశ్వత నిర్మాణాలపై సర్కార్ దృష్టి సారించింది. వచ్చే సంవత్సరం జనవరి 28 నుంచి 31 వరకు నాలుగు రోజుల పాటు మేడారం జాతర జరగనుంది. నాలుగు రోజుల పాటు జరిగే మేడారం జాతరకు తెలంగాణ నుంచే కాక పొరుగు రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వస్తారు. సుమారు కోటి మంది అమ్మలను దర్శించుకుంటారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈక్రమంలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు రేవంత్ సర్కార్ ముందడుగు వేసింది. మేడారం అభివృద్ధికి కేటాయించిన మొత్తం రూ.251 కోట్లలో రూ.101 కోట్లను ఖర్చు చేసి గద్దెల విస్తరణ చేపట్టనున్నారు. చారిత్రక కట్టడాల మాదిరి.. వీటిని రాతితో పటిష్ఠంగా పునర్నిర్మంచనున్నారు. 46 పిల్లర్లతో 271 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ప్రాకారం నిర్మించబోతున్నారు. వీటి మధ్య 40 అడుగుల వెడల్పుతో 3, 30 అడుగుల వెడల్పుతో 5 స్వాగత తోరణాలు నిర్మించబోతున్నారు. గద్దెల ప్రాంగణానికి ఎదురుగా.. 50 అడుగుల వెడల్పుతో ప్రధాన స్వాగత తోరణం నిర్మిస్తున్నారు. ఈ అభివృద్ధి పనుల్లో భాగంగా.. పగిడిద్దరాజు, గోవిందరాజు గద్దెలను.. సమ్మక్క-సారలమ్మ గద్దెలు ఉండే వరుసలోకి మారుస్తారు.

అమ్మల దర్శనానికి వచ్చే భక్తులంతా ఒకే వరుసలో వెళ్లేందుకు వీలుగా అధికారులు చర్యలు తీసుకోబోతున్నారు. వృత్తాకారంలో ఉండే గద్దె చుట్టూ 8 స్తంభాలు, మధ్యలో వెదురు బొంగులతో తీర్చిదిద్దుతున్నారు. ఈ నిర్మాణ పనుల్లో భాంగా.. గద్దెల ప్రాంగణానికి దగ్గరలో ఇదివరకు ఉన్న చెట్లను చాలా వరకు తొలగించకుండానే.. అధికారులు అభివృద్ధి పనులు చేపట్టారు. గద్దెల పునర్నిర్మాణం తర్వాత.. అమ్మవార్ల పూజల్లో ప్రత్యేక ప్రాధాన్యత ఉన్న వేప, కస్తు, బండారి, ఇప్ప, బూరుగ, మర్రి, వెదురు వంటి 12 రకాల చెట్లు, 140 రకాల ఆయుర్వేద మొక్కలు నాటబోతున్నారు. మేడారం చేరుకునే మార్గంలో కూడా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. మేడారం మహా జాతర ఈ నెల జనవరి 28న ప్రారంభమై 31న ముగుస్తుంది. అయితే సంక్రాంతి సెలవులు కూడా వస్తుండటంతో ఈ సారి జాతర ముందు నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వస్తారని భావిస్తున్నారు.

# శ్రీ సాంస్కృతిక కళాసారథి సింగపూర్ ఆధ్వర్యంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు గారితో ఆత్మీయ సమ్మేళనం

శ్రీ సాంస్కృతిక కళాసారథి ఆధ్వర్యంలో భారత మాజీ ఉపరాష్ట్రపతి గౌరవనీయులు ముప్పవరపు వెంకయ్య నాయుడు గారితో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం సింగపూరులోని నేషనల్ పబ్లిక్ స్కూలు ఆవరణలో దాదాపు 400 మంది ఆహూతులు సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సంస్థ అధ్యక్షులు కవుటూరు రత్న కుమార్ అధ్యక్షత వహిస్తూ మాట్లాడుతూ, శ్రీ సాంస్కృతిక కళాసారథి సంస్థ ప్రారంభమే శ్రీ వెంకయ్య నాయుడు గారి ఆశీస్సుల సందేశంతో జరిగిందని, అప్పటి నుంచి ప్రతి దశలోనూ వారి మార్గదర్శకత్వం, సూచనలు, ప్రోత్సాహం తమకు నిరంతరం లభిస్తూనే ఉన్నాయని తెలిపారు. కుటుంబంతో నాలుగు రోజుల విహారయాత్రగా సింగపూర్ వచ్చినప్పటికీ, తమ అభ్యర్థన మేరకు తెలుగు ప్రజల కోసం ప్రత్యేకంగా సమయాన్ని కేటాయించినందుకు ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. శ్రీ వెంకయ్య నాయుడు గారి ఆశీర్వాదాలు సింగపూర్ తెలుగు సమాజంపై, అలాగే శ్రీ సాంస్కృతిక కళాసారథి సంస్థపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. అలాగే అతి తక్కువ సమయంలో సమాచారం అందించినప్పటికీ, సమయాన్ని సర్దుబాటు చేసుకుని కార్యక్రమానికి హాజరైన సింగపూరు భారతీయ హైకమిషనర్ డా. శిల్పక్ అంబులే గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్య అతిథి వెంకయ్య నాయుడు మాట్లాడుతూ కుటుంబంలో, సమాజంలో, దేశంలో ఐక్యత ఉన్నప్పుడే ప్రపంచం ప్రశాంతంగా ఉంటుంది. మనం ఐక్యంగా లేకపోబట్టే చరిత్రలో చిన్న చిన్న



దేశాలు కూడా వచ్చిన మనల్ని ఆక్రమించి తిష్టవేశాయి. మన సంపదను దోచుకువెళ్లాయి. దేశంలో ఉన్న ప్రతిఒక్కరూ, నేతలందరూ ఐక్యంగా ఉండాలి. ఎన్నికల వరకే ప్రత్యర్థులు. ఆ తర్వాత అందరం భారతీయులం. ఐక్యంగా ఉంటే శాంతి ఉంటుంది. శాంతి ఉన్న చోటే అభివృద్ధి సాధ్యం. " అని శ్రీ వెంకయ్యనాయుడు స్పష్టం చేశారు. సింగపూర్ వంటి దేశాలు మనవారిని ఆదరించి అవకాశాలు కల్పిస్తున్నాయని, ఏ దేశంలో ఉన్నా అక్కడి నిబంధనల ను, పద్ధతులను గౌరవించాలని శ్రీ వెంకయ్యనాయుడు సూచించారు. అదే సమయంలో మన మూలాలను మరిచిపోకూడదని చెప్పారు. "మన సంస్కృతి, మన భాష, మన యాస, మన కట్టు, మన బొట్టు, మన సంప్రదాయాలను మరచిపోకూడదు. కుటుంబ వ్యవస్థే మన బలం. ప్రపంచమంతా మనల్ని గౌరవిస్తోంది మన కుటుంబ వ్యవస్థను చూసే. దాన్ని కాపాడుకోవాలి. మన సంప్రదాయాలను తర్వాతి తరాలకు అందించాలి." అని పిలుపునిచ్చారు. పాశ్చాత్య సంస్కృతి, ఎలక్ట్రానిక్ పరికరాల వ్యామోహంలో పడి కుటుంబాన్ని విస్మరించవద్దని సూచించారు. ముఖ్యం గా పిల్లలు తమ అమ్మమ్మలు, తాతయ్యలతో సమయం గడపాలని, వారి నుంచి జీవిత పాఠాలు నేర్చుకోవాలని చెప్పారు. పెద్దలు కూడా పిల్లలతో తగినంత సమయం గడపాలని సూచించారు. "భాష పోతే శ్వాస పోతుంది" అంటూ మాతృభాషను కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను శ్రీ వెంకయ్యనాయుడు నొక్కి చెప్పారు. తెలుగులోని గొప్ప సాహిత్యాన్ని ఇతర భాషల్లోకి అనువదించి ప్రపంచానికి అందించాలని విదేశాల్లోని తెలుగువారికి పిలుపునిచ్చారు.

# ఆటా వేడుకలు - 2025 గ్రాండ్ ఫినాలే విజయవంతం



అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఆటా) ఆధ్వర్యంలో డిసెంబర్ 11 నుంచి 27, 2025 వరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో నిర్వహించిన సేవా, విద్యా, సాంస్కృతిక, వ్యాపార కార్యక్రమాలు తెలుగు రాష్ట్రాల్లో విశేష స్పందనను పొందాయి. ప్రవాస తెలుగువారి ఐక్యత, మాతృభాష, సంస్కృతి పరిరక్షణ, సమాజ సేవే లక్ష్యంగా ఆటా చేపట్టిన ఈ కార్యక్రమాలు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఒక ఉద్యమంలా కొనసాగాయి. చివరిరోజున ఆటా వేడుకలతో ఈ కార్యక్రమాలను సమాప్తం చేశారు. 'ఆటా వేడుకలు–2025 గ్రాండ్ ఫినాలే' హైదరాబాద్ లోని రవీంద్రభారతి వేదికగా అత్యంత వైభవంగా జరిగింది. దేశ విదేశాల నుంచి తరలివచ్చిన



తెలుగు ప్రజలతో సభా ప్రాంగణం కళకళలాడింది. తెలుగు సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణే లక్ష్యంగా ఆటా చేపట్టిన ఈ కార్యక్రమం సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచింది. సంప్రదాయ నృత్యాలు, సంగీత కార్యక్రమాలు, పురస్కార ప్రదానోత్సవాలతో ప్రేక్షకులను అలరించాయి. తెలుగు జాతి గర్వించదగ్గ గొప్ప సంస్కృతి, సంప్రదాయాలను విశ్వవ్యాప్తం చేయడంలో ప్రవాస తెలుగు సంఘాల పాత్ర వెలకట్టలేనిదని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రశంసించారు. జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించిన గవర్నర్, ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు ఎక్కడున్నా తమ మూలాలను, మాతృభాషను మర్చిపోవద్దని పిలుపునిచ్చారు. విదేశాల్లో స్థిరపడినా భారతీయ వారసత్వాన్ని భావితరాలకు అందించడంలో ఆటా చేస్తున్న కృషి స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారు.

గ్రాండ్ ఫినాలేలో భాగంగా వివిధ రంగాల్లో విశేష సేవలందించిన ప్రముఖులకు ఆటా అవార్డులు ప్రదానం చేశారు.

ఈ సందర్భంగా 'ఆటా జీవిత సాఫల్య పురస్కారం'ను ప్రముఖ దర్శకులు ఏ. కోదండరాం రెడ్డికి గవర్నర్ అందించారు. తెలుగు సినిమా రంగానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, అనేక విజయవంతమైన చిత్రాలతో ప్రేక్షకుల మనసుల్లో స్థానం సంపాదించుకున్నారని వక్తలు ప్రశంసించారు. ఈ అవార్డు అందుకోవడం తన జీవితంలో గర్వకారణమని కోదండరాం రెడ్డి



అన్నారు. అలాగే వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన ప్రముఖులకు ఎక్సలెన్స్ అవార్డులు అందజేశారు. కళ, సాహిత్యం, విద్య, వైద్య, సామాజిక సేవ, వ్యాపార రంగాల్లో విశేష సేవలందించిన వారిని ఈ సందర్భంగా సత్కరించారు. అవార్డు గ్రహీతలు ఆటా వేదికపై తమ అనుభవాలను పంచుకుంటూ, తెలుగు సమాజానికి సేవ చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. లెజెండరీ యాక్టర్ కృష్ణంరాజు సహచరిణి శ్యామల దేవి మాట్లాడుతూ, పుట్టిన గడ్డ కోసం ఆటా చేస్తున్న సేవలను అభినందించారు. కోదండరామిరెడ్డిని సన్మానించడం ఆనందంగా ఉందని, కృష్ణంరాజు ఆశీస్సులు ఎప్పుడూ ఆటా టీంపై ఉంటాయని పేర్కొన్నారు.

ఆటా అధ్యక్షుడు జయంత్ చల్లా మాట్లాడుతూ, 2016 నుండి అమెరికాలో తెలుగు జనాభా నాలుగు రెట్లు పెరిగిందని, వారి శ్రేయస్సు కోసం ఆటా నిరంతరం పనిచేస్తోందని తెలిపారు. కేవలం సంస్కృతిని కాపాడటమే కాకుండా, యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచడానికి ఐటీ హైదరాబాద్‌తో కీలక ఒప్పందం కుదుర్చుకున్నట్లు ప్రకటించారు. ఇమ్మిగ్రేషన్ అంశాలపై నిర్వహించిన వెబినార్లకు విశేష స్పందన వచ్చిందని ఆయన వివరించారు.

ఆటా ప్రెసిడెంట్ ఎలెక్ట్ సతీష్ రామసహాయం రెడ్డి మాట్లాడుతూ, ఆటా ప్రయాణం ఒక సేవాయాత్ర అని అభివర్ణించారు. అమెరికాలో ఉన్నత స్థానాల్లో ఉన్న తెలుగు వారి విజ్ఞానం, అనుభవం మాతృభూమి అభివృద్ధికి ఉపయోగపడాలన్నదే తమ ప్రధాన ఆకాంక్ష అని స్పష్టం చేశారు. యువతలోని నైపుణ్యాన్ని ప్రోత్సహించేందుకు స్టార్టప్ పోటీలను కూడా నిర్వహించామని చెప్పారు.

ఈ వేడుకల్లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు త్రిపుర గవర్నర్ ఇంద్రసేనా రెడ్డి సందేశాన్ని చదివి వినిపించారు. ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని 'తెలంగాణ రైజింగ్'కు ఎన్నారైల మద్దతు అవసరమని, ఫోర్త్ సిటీలో పెట్టుబడులు పెట్టి యువతకు ఉద్యోగాలు కల్పించాలని కోరారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆటా కృషిని కొనియాడగా, ఎమ్మెల్యే మల్లా రెడ్డి తన 2003 నాటి ఆటా జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఎన్నారైలు హైదరాబాద్‌లో ఐటీ కంపెనీలు ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉపాధి కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ గ్రాండ్ ఫినాలేలో భాగంగా నిర్వహించిన శాస్త్రీయ నృత్యాలు,



సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను మంత్రముగ్ధులను చేశాయి. గురుశ్రీలత సూరి నేతృత్వంలో ప్రాణమ్య సూరి బృందం కుచిపూడి నృత్య ప్రదర్శన, గరిణె సాయి కుమార్, గరిణె సంతోష్ కుమార్ బృందం పేరిణి శివతాండవం, తెలుగు ఇండియన్ ఐడల్ రన్నరప్ పి. జయరామ్, జీ సరిగమప రన్నరప్ దాసరి మేఘనా నాయుడు, ప్లేబ్యాక్ సింగర్ దువ్వూరి శ్రీధృతి, అమెరికా నుంచి విచ్చేసిన శ్రిత పెండ్యాల వంటి గాయనీ గాయకుల సంగీత విభావరి, తెలంగాణ జానపద కళాకారుడు తిరుపతి మాట్ల బృందం ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

ఆటా అధ్యక్షులు జయంత్ చల్లా నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఎలెక్ట్ సతీష్ రామసహాయం రెడ్డి, బోర్డ్ ఆఫ్ ట్రస్టీ కో–చైర్ నరసింహ ద్యాసాని, సాయి సుధిని, ట్రెజరర్ శ్రీకాంత్ గుడిపాటి, క్రీడల సమన్వయకర్త విజయ్ గోలి పాల్గొన్నారు. సంస్థ ప్రతినిధులు శ్రీధర్ బాణాల, కాశీ కొత్త, రామకృష్ణ అలా, సుధీర్ దామిడి, శ్రీధర్ తిరిపతి, పరమేష్ భీంరెడ్డి, రాజు కక్కెర్ల, రఘువీర్ మర్రిపెద్ది, వినోద్ కోదూరు, కిషోర్ గూడూరు, నర్సిరెడ్డి గడ్డికోపుల, విష్ణు మాధవరం, హరీష్ బత్తిని, సుమ ముప్పాల, వేణు నక్షత్రం, లక్ష్ చేపూరి, అనంత్ పజ్జూర్, అరవింద్ ముప్పిడి, తిరుమల్ మునుకుంట్ల, మీడియా సలహాదారు ఈశ్వర్ బండా తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్‌లో ఘనంగా గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ (GTA) మెగా కన్వెన్షన్ 2025






గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ (GTA) ఆధ్వర్యంలో నిర్వహించిన GTA మెగా కన్వెన్షన్ 2025' ఘనంగా జరిగింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలంగాణ ప్రజలను ఒకే వేదికపైకి తీసుకురావడమే లక్ష్యంగా ' ఈ వేడుకలు నిర్వహించారు. హైదరాబాద్‌లో ఫైనాన్స్ డిస్ట్రిక్ట్ అక్షయ కన్వెన్షన్‌లో డిసెంబర్ 27, 28 తేదీల్లో రెండు రోజులపాటు ఈ వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో ఆధ్యాత్మిక దిగ్గజాలు త్రిదండి చినజీయర్ స్వామి, హంపి పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విరూపాపాక్ష విద్యారణ్య భారతి స్వామి పాల్గొన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి,రాష్ట్ర మంత్రి వివేక్ వెంకట్ స్వామి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్,మాజీ మంత్రులు మల్లారెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, గంగుల కమలాకర్, ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి , పైడి రాకెష్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, బొల్లం మల్లయ్య యాదవ్ తదితర ప్రముఖులు పాల్గొని వేడుకలకు శోభ చేకూర్చారు.

జిటిఎ ఫౌండర్ & చైర్మన్ విశ్వేశ్వర్ రెడ్డి కల్వల మాట్లాడుతూ ఈ కార్యక్రమం కేవలం ఒక వేడుక మాత్రమే కాకుండా తెలంగాణ భవిష్యత్తు కోసం ప్రవాస భారతీయుల మేధస్సు, వనరులు, నెట్వర్క్ శక్తిని అనుసంధానం చేసే మహోద్యమమని అన్నారు. తెలంగాణ ఎన్నారైలు ప్రపంచంలో ఏ దేశంలో ఉన్న తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అమెరికా లోని 50 రాష్ట్రాలలో GTA చాప్టర్ లు ఏర్పాటు చేశామని అలాగే ప్రపంచంలోని అన్ని దేశాలలో ఉన్న తెలంగాణ ఎన్ఆర్ఐ లను జిటిఎ పరిధిలోకి తెచ్చి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి లో ఏకం అయ్యేలా చేస్తామని చెప్పారు. ఈ వేడుకలకు ప్రపంచ వ్యాప్తంగా సుమారు 30 దేశాల నుంచి వేలాది మందికి పైగా ప్రతినిధులు హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో 100 మందికి పైగా కళాకారులతో తెలంగాణ జానపద & శాస్త్రీయ కళారూపాల ప్రదర్శనలు, మంగ్లీ లైవ్ మ్యూజికల్ నైట్, మోహన భోగరాజు ప్రత్యేక ప్రదర్శన, అహా ఇండియన్ ఐడల్ గ్రాండ్ ఎంటర్‌టైమెంట్ షో, మాస్టర్ క్లాసులు ఉ చర్చలు జరిగాయి,రియల్ ఎస్టేట్, స్టార్టప్‌లు, ఎన్ఆర్ఐ లీగల్ అంశాలు, ఆరోగ్య రంగ ఆవిష్కరణలపై ప్రత్యేక సెషన్లు ఏర్పాటు చేశారు. 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ కింద రాష్ట్ర అభివృద్ధి, గ్లోబల్ భాగస్వామ్యం, పెట్టుబడుల ఆహ్వానం లాంటి అంశాలపై లోతైన చర్చలు జరిగాయి. అతిథుల కోసం 35 రకాల నోరూరించే తెలంగాణ వంటకాలు ఏర్పాటు చేశారు. ఫ్యాషన్ షో ద్వారా తెలంగాణ సంప్రదాయాలను ప్రతిబింబించారు .జిటిఎ కొత్త నాయకత్వ ప్రమాణ స్వీకారం, గ్రాండ్ లైవ్ కాన్సర్ట్ తో మెగా కన్వెంన్షన్ ఘనంగా ముగిసింది.

ఈ కన్వెన్షన్ నిర్వహణలో కీలకపాత్ర పోషించిన వారిలో ముఖ్యంగా జిటిఎ ఫౌండర్ & గ్లోబల్ చైర్మన్ విశ్వేశ్వర్ రెడ్డి కల్వల, జిటిఎ ఇండియా చైర్మన్ అలుమల్ల మల్లారెడ్డి, ప్రెసిడెంట్ ప్రవీణ్ కేసిరెడ్డి, ప్రెసిడెంట్ ఎలక్ట్ బాపురెడ్డి కేతిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్స్ అమర్ రెడ్డి, కిరణ్ బద్ధమ్ , మధు న్యాలపట్ల , ప్రవీణ్ బిల్ల, రవీందర్ గడ్డంపల్లి , సకృ నాయక్, శ్రవణ్ పాడురు, జనరల్ సెక్రటరీ ప్రవీణ్ కుమార్ సింగిరికొండ, జాయింట్ సెక్రటరీ దుష్యంత్ రెడ్డి, ట్రెజరర్ సుధీర్ మద్దసాని, జాయింట్ ట్రెజరర్ విజయ్ సాదువు,అడ్వైజరీ చైర్ ప్రతాప్ రెడ్డి పెండ్యాల, సహ వ్యవస్థాపకుడు శ్రవణ్ రెడ్డి పాదూరు, వాషింగ్టన్ ప్రెసిడెంట్ రాము ముంద్రాతి ఉన్నారు.

# మాతృభాష మన ప్రతి ఒక్కరి ఇంటి భాష కావాలి. సింగపూర్ పర్యటనలో మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు



సింగపూర్ తెలుగు సమాజం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఇక్కడ నివసిస్తున్న తెలుగు వారందరినీ కలవడం ఆనందదాయకం. ఏ దేశమేగినా, ఎందుకాలిడినా భరతమాత గౌరవాన్ని పెంచాలన్న శ్రీ రాయప్రోలు వారి స్ఫూర్తితో సింగపూర్ లోని తెలుగువారు మన భాషా సంస్కృతులను కాపాడుకోవడంతో పాటు, ఇక్కడి అభివృద్ధిలో భాగస్వాములు కావడం ఆనందదాయకం. ఇదే స్ఫూర్తిని భవిష్యత్తులోనూ కొనసాగించాలని ఆకాంక్షస్తున్నాను. చక్కని కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సింగపూర్ తెలుగు సమాజం నిర్వహణ బృందానికి అభినందనలు తెలియజేస్తున్నాను. భాష అంటే మాట్లాడే నాలుగు పలుకులు కాదు. మన భాషలో మన సంస్కృతి ఉంది. మాతృభాష మన ప్రతి ఒక్కరి ఇంటి భాష కావాలి. మన కట్టు, బొట్టు, మన భాష, ప్రాస, యాస, మన గోసౌ మనమెప్పుడూ విడవరాదు. మనపద్యం, గద్యం, మన పండుగలు, పబ్బాలు, ఉత్సవాలు అన్నింటినీ గౌరవించుకోవాలి. ఎక్కడ ఉన్నా శ్రద్ధగా జరుపుకోవాలి. భాష సంస్కృతులను కాపాడుకోవడంతో పాటు నలుగురికి సాయం చేయడం మరువకండి. ఇక్కడ కష్టపడండి, సంపాదించండి, తిరిగి మన దేశానికి వచ్చి సేవ చేయండి. మీ అందరినీ సాదరంగా భారతదేశానికి ఆహ్వానిస్తున్నాను అన్నారు.




# టిటిఏ 10వ వార్షికోత్సవ వేడుకలకు భారీ స్పందన

తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (టిటిఏ) ఆధ్వర్యంలో డిసెంబర్ 8 నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన టిటిఏ సేవాడేస్ కార్యక్రమాలు అన్నీ చోట్ల విజయవంతమయ్యాయి. ఆరోగ్యం, విద్య, మౌలిక వసతులు, అవసరమైన సామగ్రి పంపిణీ వంటి ఎన్నో రకాల సేవా కార్యక్రమాలు రెండు వారాల పాటు పలు జిల్లాల్లో నిర్వహించారు. చివరిగా టిటిఏ 10వ వార్షికోత్సవ వేడుకలను అస్తిత్వాన్ని చాటిచెప్పారు. తెలంగాణ ధూమ్ ధామ్, పాటల విందు , టీ ధూమ్ ధామ్ కార్యక్రమం ప్రేక్షకులను ఉ ర్రూతలూగించింది. అలాగే తెలంగాణ పాటకు సలాం పేరుతో జరిగిన కార్యక్రమం జానపద జుగల్బందీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పేరిణి నృత్య వైభవం, ఏకమ్ అర్ధనారీశ్వరం నృత్య రూపకాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. ప్రముఖ రచయితలు గోరటి వెంకన్న, కాసర్ల శ్యామ్, మిట్టపల్లి నల్గొండ, మెదక్ సహా పలు జిల్లాల్లో వైద్య శిబిరాలు చేపట్టారు. ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ లైబ్రరీలు, కంప్యూటర్ ల్యాబ్‌లు ప్రారంభించి, బెంచీలు, యూనిఫామ్‌లు, ఎగ్జామ్ ప్యాడ్‌లు, జ్యామెట్రీ బాక్సులు అందజేశారు. పాఠశాలల మరమ్మతులు, సీసీ కెమెరాల ఏర్పాటు, ఆలయాల పునర్నిర్మాణం కూడా చేపట్టారు. గచ్చిబౌలి స్టేడియంలో 10కే రన్‌ను కూడా నిర్వహించారు. వృద్ధుల కోసం రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేసిన క్యారం బోర్డు ఛాంపియన్‌షిప్ కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ మహా సేవా కార్యక్రమాలను టీటీఏ అధ్యక్షుడు


















కూడా వైభవంగా జరిపారు. డిసెంబర్ 25వ తేదీన హైదరాబాద్ లోని మాదాపూర్ లో ఉన్న శిల్పకళా వేదికలో జరిగిన ఈ దశమ వార్షికోత్సవ వేడుకల్లో టీటీఏ వ్యవస్థాపకులు పైళ్ల మల్లారెడ్డి, అడ్వయిజరీ కౌన్సిల్ చైర్ డా. విజయ్‌పాల్‌రెడ్డి, కో-చైర్ డా. పట్లోళ్ల మోహన్‌రెడ్డి, సభ్యులు భరత్ మధాడి, శ్రీని అనుగు మాజీ అధ్యక్షుడు వంశీ, అధ్యక్షుడు నవీన్‌రెడ్డి మల్లిపెద్ది, వార్షికోత్సవ వేడుకల కమిటీ చైర్మన్ డాక్టర్ నరసింహారెడ్డి దొంతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వివిధ కళా ప్రదర్శనలు, సాహిత్య కార్యక్రమాలు, ప్రముఖుల ప్రసంగాలు అందరినీ ఆకట్టుకున్నాయి. బతుకమ్మ బోనాలు ఒగ్గు డోలు దప్పు గుస్సాడి బంజారా కొమ్ము కోయ, పోతురాజు వంటి కళారూపాలను ప్రదర్శించి తెలంగాణ సురేందర్, రచయిత్రి శ్రీమతి రమాదేవి నెల్లుట్ల పాల్గొని తెలంగాణ సాహిత్యంపై మాట్లాడారు. వేడుకల ప్రారంభంలో భాగంగా ప్రముఖ రచయితలు అందెశ్రీ, గద్దర్, వడ్డేపల్లి కృష్ణలకు ఘనంగా నివాళులర్పించారు. ఈ వేడుకలను విజయవంతం చేసిన వారందరికీ సాంస్కృతిక కమిటీ చైర్ – వాణి గద్దం, సలహాదారు రమా వనమా వార్షికోత్సవ వేడుకల కమిటీ చైర్మన్ డాక్టర్ నరసింహారెడ్డి దొంతిరెడ్డి, ధన్యవాదాలు చెప్పారు. పలువురు ప్రముఖులకు అవార్డులను కూడా అందజేశారు.

కాగా టిటిఏ ఆధ్వర్యంలో నిర్వహించిన సేవాడేస్ కార్యక్రమంలో వివిధ జిల్లాల్లో కార్యక్రమాలను చేపట్టారు. హైదరాబాద్, నిజామాబాద్, కామారెడ్డి, వరంగల్, ములుగు, రంగారెడ్డి, యాదాద్రి, మహబూబ్‌నగర్, సూర్యాపేట, నవీన్ రెడ్డి మల్లిపెద్ది నాయకత్వంలో టీటీఏ సేవా డేస్ కోఆర్డినేటర్ విశ్వ కంది, ఫౌండర్ డా. పైళ్ల మల్లా రెడ్డి, అడ్వైజరీ కౌన్సిల్ చైర్ డా. విజయపాల్ రెడ్డి, కో-చైర్ మోహన్ రెడ్డి పటలోల్ల, అడ్వైజరీ సభ్యులు భరత్ రెడ్డి మాదడి, శ్రీని అనుగు, పూర్వ అధ్యక్షుడు వంశీరెడ్డి కంచరకుంట్ల, ఇండియా కోఆర్డినేటర్ డా. ద్వారకానాథ రెడ్డి, ఇండియా సేవా డేస్ కోఆర్డినేటర్ మధుకర్ రెడ్డి బీరాం, ఎగ్జిక్యూటివ్ కమిటీ, బోర్డు సభ్యుల మార్గదర్శకత్వం ఈ భారీ సేవా కార్యక్రమాలకు తోడ్పడింది. అమెరికా నుండి వచ్చి ఈ సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న టీటీఏ టీమ్ సభ్యులకు, ఈ మహోన్నత కార్యక్రమాన్ని ప్రోత్సహించిన స్పాన్సర్‌లకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# వైభవంగా నాట్స్ జానపద సాంస్కృతిక సంబరాలు




భాషే రమ్యం.. సేవే గమ్యం అంటూ ముందుకు సాగుతున్న ఉత్తర అమెరికా తెలుగు సంఘం నాట్స్ తాజాగా గుంటూరులో జానపద సాంస్కృతిక సంబరాలు అత్యంత వైభవంగా నిర్వహించింది. గుంటూరులోని వేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో నాట్స్ ఆధ్వర్యంలో జరిగిన ఈ జానపద సాంస్కృతిక సంబరాలు కేవలం ఒక కార్యక్రమంలా కాకుండా, తెలుగు సంప్రదాయాలను ప్రతిబింబించే వేదికలా మారాయి. స్థానిక పొట్టి శ్రీరాముల విగ్రహం నుంచి వేంకటేశ్వర విజాఅబశ్రీశ్రీన మందిరం వరకు జానపద ర్యాలీతో ఈ సంబరాలు ప్రారంభమయ్యాయి. తప్పెటగుళ్లు, దరువులు.. కోలాటాల సందడి.. తెలుగు జానపద శోభను ప్రతిబింబిం చాయి. య-ువతకు స్ఫూర్తినిచ్చేలా ఇంజినీరింగ్ విద్యార్థులు కూడా ఈ సంప్రదాయ నృత్యాల్లో పాలుపంచుకోవడం విశేషం. ప్రముఖ జానపద కళాకారుడు రమణ ఆధ్వర్యంలో ఈ సంబరాల్లో శ్రీకాకుళం నుంచి కోనసీమ వరకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు తమ ప్రతిభతో అందరిలో ఉత్సాహాన్ని నింపారు. మనం ఎంత ఎత్తుకు ఎదిగినా మన మూలాలను మర్చిపోకూడదని ఈ సంబరాల్లో పాల్గొన్న నాట్స్ ఛైర్మన్ ప్రశాంత్ పిన్నమనేని అన్నారు. తెలుగునాట కనుమరుగవుతున్న జానపద కళలు మన అస్తిత్వానికి ప్రతీకలని.. వాటిని కాపాడుకోవడం అంటే మనల్ని మనం కాపాడుకోవడమే అని ప్రశాంత్ పేర్కొన్నారు. మేం అమెరికాలో ఉన్నప్పటికీ, మాతృభూమిపై మమకారంతో కళాకారులను ఆదుకోవడానికి నాట్స్ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. నాట్స్ తెలుగు కళలను ప్రోత్సాహించేందుకు ఎప్పుడూ ముందుంటుందని నాట్స్ అధ్యక్షుడు శ్రీహరి మందాడి అన్నారు. గతంలో కూడా ఇలాంటి కార్యక్రమాల ద్వారా కళాకారులకు నాట్స్ అండగా నిలిచిందని గుర్తుచేశారు. నాట్స్ తెలుగు భాష కోసం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ఈ జానపద సాంస్కృతిక సంబరాల్లోనే ఉత్తమ ఉపాధ్యాయులు, కవులు, కళాకారులను నాట్స్ ఘనంగా సత్కరించింది. ఇంకా ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావుతో పాటు పలువురు కవులు, కళాకారులు పాల్గొన్నారు.








# హైదరాబాదులో ఆటా అంతర్జాతీయ సాహిత్య సదస్సు విజయవంతం

తెలుగు భాషా సాహిత్యాలు, సాంస్కృతిక రంగానికి అమెరికా తెలుగు సంఘం (ఆటా) సేవలు అభినందనీయమని ప్రముఖ కవి నందిని సిధారెడ్డి కొనియాడారు. ఆటా అంతర్జాతీయ సాహిత్య సదస్సులో భాగంగా నాంపల్లిలోని సురవరం ప్రతాపరెడ్డి విశ్వవిద్యాలయంలో జ్ఞానపీఠ అవార్డు గ్రహీత వినోద్‌కుమార్ శుక్లా సాహిత్య సమాలోచన సదస్సు నిర్వహించారు. ప్రారంభ సభకు ముఖ్య అతిథిగా హాజరైన సిధారెడ్డి మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో భాష, సాహిత్య వికాసం కోసమే కాకుండా, అమెరికాలోనూ తెలుగు సంస్కృతి కోసం ఆటా సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాలు ప్రశంసనీయమన్నారు. తెలుగులో నవలల పోటీ నిర్వహించడం ద్వారా రచయి-ంతలను ప్రోత్సహించిన ఘనత ఆటాకు దక్కుతుందని చెప్పారు.

భారతీయ భాషల మధ్య ఆదాన ప్రదానాలు అవసరమని కవి యాకూబ్ అన్నారు. హిందీ కవి, రచయిత వినోద్ కుమార్ శుక్లా మధ్యతరగతి జీవితాలను అద్భుతంగా అక్షరీకరించారని కొనియాడారు. వచ్చే ఏడాది వాషింగ్టన్ డీసీలో నిర్వహించే ఆటా తెలుగు మహాసభల్లో అమెరికాలోని తెలుగువారికి సాహిత్య పోటీలు నిర్వహిస్తామని ఆటా అధ్యక్షుడు జయంత్ చల్లా తెలిపారు. ఆటా సాహిత్య వేదిక అధ్యక్షుడు వేణు నక్షత్రం, సతీశ్ రెడ్డి, సాయి సుధుని తదితరులు పాల్గొన్నారు.






# 19వ ఆటా (ATA) మహాసభలకు సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానించిన ఆటా ప్రతినిధులు

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అమెరికా తెలుగు అసోసియేషన్(ఆటా) ప్రెసిడెంట్ జయంత్ చల్లా, ఎలెక్ట్ ప్రెసిడెంట్ సతీష్ రామసహాయం రెడ్డి, ఇతర ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి వచ్చే ఏడాది జూలై 31న జరగనున్న 19వ ఆటా మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సీఎం తో అమెరికాలో ఉన్న తెలుగు ప్రవాసుల భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న ఆటా మహాసభలకు రావాలని కోరారు. అలాగే 19వ మహాసభల లక్ష్యాలు, కార్యక్రమాల రూపురేఖలను ముఖ్యమంత్రికి వివరించారు. యువత భాగస్వామ్యం, వ్యాపార అవకాశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రధాన ఆకర్షణలుగా ఉంటాయని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఆటా ప్రతినిధులతో మాట్లాడుతూ, తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణలో ఆటా కీలక పాత్ర పోషిస్తోందని ముఖ్యమంత్రి ప్రశంసించారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో బోర్డ్ ఆఫ్ ట్రస్టీ, కో-చైర్ నరసింహ ద్యాసాని, సాయి సుధిని, ట్రెజరర్ శ్రీకాంత్ గుడిపాటి, ఇతర ప్రతినిధులు శ్రీధర్ బాణాల,కాశీ కొత్త, రామకృష్ణ అలా, సుధీర్ దామిడి, శ్రీధర్ తిరిపతి, పరమేష్ భీంరెడ్డి, రాజు కక్కెర్ల, రఘువీర్ మర్రిపెద్ది, వినోద్ కోడూరు, కిషోర్ గూడూరు, నర్సిరెడ్డి గడ్డికోపుల, విష్ణు మాధవరం, హరీష్ బత్తిని, సుమ ముప్పాల, వేణు నక్షత్రం, లక్ష చేపూరి, అనంత్ పజ్జూర్, అరవింద్ ముప్పిడి, తిరుమల్ మునుకుంట్ల, మీడియా సలహాదారు ఈశ్వర్ బండా తదితరులు వున్నారు.

# ఛార్లెట్ లో తానా (TANA) ఫుడ్ డ్రైవ్ సక్సెస్




ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఆధ్వర్యంలో ఛార్లెట్ లో డిసెంబర్ 20వ తేదీన 'రూఫ్ అబోవ్ షెల్టర్' వద్ద సుమారు 200 మందికి పిజ్జా, వింగ్స్ మరియు సోడాతో కూడిన ఫుడ్ ను వడ్డించారు. దీనితో పాటు, 1,000 పౌండ్ల బరువున్న 400 క్యాన్డ్ ఫుడ్ ఐటమ్స్ బ్యాగులను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంకోసం ఛార్లెట్ లోని తానా నాయకులు, యువ వలంటీర్లు చేసిన విశేష కృషితో కార్యక్రమం విజయవంతమైంది. యువ వలంటీర్లు హాసిని మల్లెల, ప్రణవ్ మల్లినేని, కీర్తన కొత్తపల్లి, కార్తికేయ మల్లెల, రోషన్ వద్లమూడి, గణిత్ బోడిపూడి, అఖిల్ చెరుకూరి మరియు ఇతరులకు తానా నాయకులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అవసరంలో ఉ న్నవారికి సేవ చేయడంలో వీరు చూపిన కృషి, పట్టుదల ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణలో తమ వంతు సహకారాన్ని అందించిన కిషోర్ బోడిపూడి మరియు కిరణ్ యార్లగడ్డకు కూడా తానా నాయకులు హృదయపూర్వక కృతజ్ఞతలు చెప్పారు.

**ఈ కార్యక్రమంలో పాల్గొన్న తానా నాయకులు:** రవి (నాని) వద్లమూడి – అప్పలాచియన్ రీజినల్ రిప్రజెంటేటివ్, నాగ పంచుమర్తి – స్పెషల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్, కిరణ్ కొత్తపల్లి – టీమ్ స్క్వేర్ చైర్, మాధురి యెలూరి – హెల్త్ సర్వీసెస్ కోఆర్డినేటర్, టాగూర్ మల్లినేని – తానాఫౌండేషన్ ట్రస్టీ

ఈ సందర్భంగా ఛార్లెట్ లోని తానా నాయకులు మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు విజయవంతం కావడానికి తమ మార్గదర్శకత్వాన్ని, నిరంతర మద్దతును అందించిన తానా అధ్యక్షులు






# న్యూయార్క్‌లో తానా ఫుడ్ విరాళం

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) న్యూయార్క్ విభాగం రెండు భారీ సామాజిక సేవా కార్యక్రమాలను అత్యంత విజయవంతంగా నిర్వహించింది.

ఫుడ్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా సుమారు 750 పౌండ్ల ఆహార సామగ్రిని సఫోక్ వై జెసిసి కమ్యూనిటీ ఫుడ్ ప్యాంట్రీకి విరాళంగా అందజేసింది. కమాక్ ప్రాంతంలోని నిరుపేద కుటుంబాలకు, ఆహార కొరతతో ఇబ్బంది పడుతున్న వారికి ఈ సాయం ఎంతో ఊరటనిచ్చింది. సైనిక కుటుంబాలకు అండగా అదే వీట్‌లీ హైట్స్‌లోని వెటరన్స్ ఆఫ్ ఫారిన్ వార్స్ వేదికగా మరో కార్యక్రమం నిర్వహించింది. దేశం కోసం పోరాడే సైనికుల పిల్లలకు ఆహారం, బొమ్మలు మరియు పాఠశాల సరుకులను పంపిణీ చేసింది.. సైనిక కుటుంబాల్లో సంతోషాన్ని నింపాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం అందరి ప్రశంసలు అందుకుంది.

తానా అధ్యక్షులు నరేన్ కొడాలి నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమాలకు కమ్యూనిటీ సర్వీస్ కోఆర్డినేటర్ సాయి బొల్లినేని, స్పెషల్ ప్రాజెక్ట్స్ కోఆర్డినేటర్ నాగ పంచుమర్తి పూర్తి సహకారం అందించారు. న్యూయార్క్ రీజినల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ భర్తవరపు ఈ రెండు కార్యక్రమాలను సమర్థవంతంగా సమన్వయం చేశారు.ప్రోగ్రామ్ కోఆర్డినేటర్లుగా దిలీప్ ముసునూరు, ప్రసాద్ కోయి, సుచరిత అనంతనేని, రజిత కల్లూరి, జితేంద్ర యార్లగడ్డ, శ్రీనివాస్ నాదెళ్ళ, రాజేశ్ కడియాల మరియు కలీమ్ మహమ్మద్ సేవలందించారు. కమ్యూనిటీ లీడర్ ప్రసాద్ కంభంపాటి ప్రధాన సహకారం అందించగా, సిరీషా తూనుగుంట్ల, సైలజ చల్లపల్లి తమ మద్దతు తెలిపారు. యువ వాలంటీర్ల ఉత్సాహం ఈ సేవా యజ్ఞంలో యువత పాత్ర ప్రశంసనీయమన్నారు. ఆశ్రిత కోయి, శరణ్ సాయి భర్తవరపు, గీతిక చల్లా, రజిత్ రెడ్డి, రమ్య రెడ్డి, లోహితాక్ష్ సాయి నాదెళ్ల, విష్ణు సాయి ఆశ్రిత్ రాచకుంట, సుధీక్ష ముసునూరు, సుహాస్ ముసునూరు, సమన్విత మిన్నెకంటి, ఆరిజ్ మహమ్మద్ మరియు ఐరా మహమ్మద్ వాలంటీర్లుగా పాల్గొని కార్యక్రమ విజయానికి కృషి చేశారు. తమ సమాజానికి అండగా నిలుస్తున్న తానాకు సఫోక్ వై జెసిసి సిబ్బంది మరియు సైనిక కుటుంబాలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశాయి. సమాజ సేవే లక్ష్యంగా ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు చేపడతామని శ్రీనివాస్ భర్తవరపు పేర్కొన్నారు.

# ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) సౌత్ ఈస్ట్ ఫుడ్ డ్రైవ్ విజయవంతం

తానా (TANA) సౌత్ ఈస్ట్ యువ వాలంటీర్లు జార్జియాలోని కమింగ్‌లో 'మీల్స్ బై గ్రేస్ట (Meals By Grace) ఫుడ్ బ్యాంక్‌కు మద్దతుగా నిర్వహించిన ఫుడ్ డ్రైవ్ కార్యక్రమం ఘనవిజయాన్ని సాధించింది. ఈ కార్యక్రమంలో అంకితభావంతో పాల్గొన్న యువ వాలంటీర్లు స్థానిక డ్రాప్-ఆఫ్ కేంద్రాల ద్వారా 1000 పౌండ్లకు పైగా సీరియల్స్, బియ్యం, టిన్ కూరగాయలు, వంట నూనె, పాస్తా తదితర అవసరమైన ఆహార పదార్థాలను సేకరించి 'మీల్స్ బై గ్రేస్ట ఫుడ్ బ్యాంక్‌కు విరాళంగా అందించారు. ఈ సేవా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు దీప్తి తల్లూరి మరియు నాయకత్వం వహించిన యువ నాయకులకు తానా నాయకులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మాన్య మహేశ్వరం, గాయత్రి, రామప్రియ మారౌత్, శ్రీహర్ష, రిత్విక్ దేవరపల్లి, వెంకటరామన్ నరసింహన్, లోచన్ కుమార్ గౌడ్ మలిశెట్టి, ఆధ్య పేట, లిషిత మటంశెట్టి, చనస్య పొట్లచెరువు, అవంతిక వాసిరెడ్డి, మనస్విని & సాత్విక్




కందిమల్ల, తన్వి నాయుడు, శ్రీనిధి పెర్లాల, షాన్విక్ & అమయ కొర్రపాటి, మోక్ష దురెడ్డి, జస్మిత తోట, రాహుల్ & కార్తీక్ జొన్నలగడ్డ, సాత్వికేయ, సౌమిల్ ఇషాంక్ సింహ బనాల, యశశ్రీ కరంశెట్టి, ప్రజ్ఞ మారినేని, లోహిత్ అనిమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తానా అట్లాంటా బృందం ఆధ్వర్యంలో, తానా సౌత్ ఈస్ట్ రీజినల్ వైస్ ప్రెసిడెంట్ శేఖర్ కొల్లు నాయకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఈవీపీ శ్రీనివాస్ లావు, మాజీ అధ్యక్షుడు అంజయ్య చౌదరి లావు, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ భరత్ మద్దినేని, ఫౌండేషన్ ట్రస్టీ మధుకర్ యార్లగడ్డ, సోషల్ వెల్ఫేర్ కోఆర్డినేటర్ సునీల్ దేవరపల్లి తో పాటు ఆర్థిక అన్నె, పూలని జాస్తి, కోటి కందిమల్ల, అనిల్ యలమంచిలి, మురళి బొడ్డు, వినయ్ మద్దినేని, ఉప్పు శ్రీనివాస్, నరేన్ నల్లూరి, చైతన్య కొర్రపాటి, బాలా తదితరులు పాల్గొని తమ మద్దతును అందించారు.

ఈ సందర్భంగా తానా సౌత్ ఈస్ట్ నాయకులు మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగేందుకు నిరంతర మార్గదర్శకత్వం మరియు సహకారం అందిస్తున్న తానా అధ్యక్షుడు డాక్టర్ నరేన్ కొడాలి, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ లావు, మరియు కమ్యూనిటీ సర్వీసెస్ కోఆర్డినేటర్ సాయి బొల్లినేని గార్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# 'తానా కళాశాల'లో ప్రవేశాలు ప్రారంభం




తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తానా కళాశాలలో ప్రవేశాలు ప్రారంభమయ్యాయి. 2025-26 ఏడాదికి భారతీయ నృత్య, సంగీత విద్యా కార్యక్రమంలో భాగంగా తానా దీన్ని చేపట్టింది. తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంతో అనుంబంధంగా దీన్ని నిర్వహిస్తున్నారు.

తానా కళాశాల ద్వారా కూచిపూడి, భరత నాట్యం, కర్ణాటక సంగీతం (వోకల్), వీణ వంటి భారతీయ శాస్త్రీయ కళలలో అడ్వాన్స్‌డ్ డిప్లొమా కోర్సులు అందుబాటులో ఉన్నాయి. అమెరికాలో నివసిస్తున్న విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని వీటిని రూపొందించారు. విద్యార్థులు తమకు ఇష్టమైన గురువుల వద్ద శిక్షణ కొనసాగిస్తూ.. విశ్వవిద్యాలయం ఆమోదించిన విద్యాప్రణాళికను అనుసరించవచ్చు. ఏటా పరీక్షలు నిర్వహిస్తారు. తానా కళాశాల కార్యక్రమాన్ని విద్యార్థులతో పాటు గురువులకు కూడా మేలు చేకూర్చేలా రూపొందించారు. భారతీయ శాస్త్రీయ కళలను ప్రోత్సహించడమే కాకుండా వాటికి అకడమిక్ విలువ అందించడమే తమ లక్ష్యమని తానా నిర్వాహకులు పేర్కొన్నారు.

# స్వరలయ ఆర్ట్స్(సింగపూర్) ఆధ్వర్యంలో తాళ్ళపాక అన్నమయ్యకు ప్రసిద్ధ కీర్తనలతో స్వరార్చన

తిరుమల తిరుపతి దేవస్థానంవారు అన్నమాచార్య ప్రాజెక్టులో భాగంగా చేపడుతున్న అన్నమయ్య సంకీర్తనల ప్రచారకార్యక్రమంలో డిసెంబర్ 12, 2025న స్వరలయ ఆర్ట్స్ (సింగపూర్) సంస్థవారు పాలుపంచుకున్నారు. అన్నమాచార్య ప్రాజెక్టు ప్రత్యేక అధికారి డాక్టర్ శ్రీ మేడసాని మోహన్ గారి ఆశీస్సులతో స్వరలయ ఆర్ట్స్ (సింగపూర్) వ్యవస్థాపక అధ్యక్షురాలు గురు శ్రీమతి శేషుకుమారి మరియు వారి శిష్యుల బృందం అనేక ప్రసిద్ధ కీర్తనలతో తాళ్ళపాక అన్నమయ్యకు స్వరార్చన చేసుకుని పులకరించారు. అన్నమాచార్య ప్రాజెక్టు ప్రత్యేక అధికారి డాక్టర్ శ్రీ మేడసాని మోహన్ ప్రారంభోపన్యాసంతో కార్యక్రమం ఆరంభమైంది. అన్నమయ్య కళామందిరం నిర్వహించిన మొదటి ప్రవాసాంధ్రుల సంగీత కార్యక్రమం ఇదే అని, సింగపూర్ స్వర లయ ఆర్ట్స్ వారిదేనని శ్రీ మేడసాని మోహన్ తెలిపారు. ఈ కార్యక్రమం ఏర్పాటులో కీలకంగా వ్యవహరించిన సింగపూర్ వాస్తవ్యులు శ్రీ బి.వి.ఆర్. చౌదరి, వారి సతీమణి శ్రీమతి రాజ్యలక్ష్మిగార్లను ఈ సందర్భంగా మేడసానివారు అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆహ్వానితులైన, పదకవితా పితామహుని పన్నెండవ తరం వంశస్థులు శ్రీ తాళ్ళపాక హరినారాయణాచార్యులుగారికి శ్రీ మేడసాని కృతజఅబశ్రీశ్రీతలు తెలియజేశారు. శ్రీవేంకటేశ్వరుని వైభవాన్ని, అన్నమాచార్యుని భక్తిసంగీత ప్రాముఖ్యతను వివరిస్తూ స్వరలయ సంస్థ వ్యవస్థాపకులు గురు శ్రీ మతి యడవల్లి శేషు కుమారి కి వారి శిష్యులకు ఆశీస్సులు పలికారు.

శ్రీ తాళ్ళపాక హరినారాయణాచార్యుల రాకతో సాక్షత్తు అన్నమయ్యయే తమని ఆశీర్వదించినట్లు భావించి స్వరలయ సంస్థ కళాకారులు పులకించారు. స్వరలయ ఆర్ట్స్ వ్యవస్థాపకులు మరియు డైరెక్టర్ శ్రీ మతి యడవల్లి శేషు కుమారి గారు 2019లో ఈ ఇన్‌స్టిట్యూట్‌ని ప్రారంభించి, సురవరంప్రతాపరెడ్డి విశ్వవిద్యాలయం, హైదరాబాద్‌తో అనుబంధంగా స్వరలయ ఆర్ట్స్ ఉ ఫైన్ ఆర్ట్స్ అకాడమీ సింగపూర్ లో సంగీతంలో శిక్షణ ఇస్తున్నారు మరియు నాట్య శాస్త్రంలో విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్నారు. ఖూ, హాంకాంగ్, ఆస్ట్రేలియా, ఇండియా మరియు మలేషియా నుండి అంతర్జాతీయ విద్యార్థుల కోసం ఆన్‌లైన్ తరగతులను నిర్వహిస్తున్నారు





# ప్రతిష్ఠాకరమైన క్వీన్స్ కామన్ వెల్త్ ఎస్సే కాంపిటీషన్ విజేతలలో తెలుగు రత్నం.. ఆచంట లక్ష్మ మనోజ్ఞ



వసుధైవకుటుంబకమ్ అనే సార్వజనీన సార్వకాలిక దృక్పథం.. ప్రపంచ సాహిత్యంలో వలసవాద ధోరణుల ప్రాబల్యాన్ని ప్రశ్నిస్తూ అల్లాడిన ప్రపంచవ్యాప్తంగా ఉండే దీనప్రజానీకానికి మద్దతు తెలిపే కవిత్వ ధోరణి.. ఇలాటి పెద్దపెద్ద విషయాలు ఒక చిన్నారి కవితలలో కనపడటం మామూలు విషయం కానేకాదు. సింగపూర్ లో క్రెసెంట్ గర్ల్స్ స్కూల్ నుండి సెకండరీ 2 విద్యార్థిని అయిన ఆచంట లక్ష్మ మనోజ్ఞ ఇలాటి గొప్ప అద్భుతాన్నే చేసి చూపించింది. పూవు పుట్టగానే పరిమళిస్తున్న చందంగా చదువుతో పాటు సంగీత సాహిత్యాలు పియానో వాదన, నృత్యం ఇలా బహువిధాలుగా తన ప్రజ్ఞను వికసింపజేసుకుంటున్న మనోజ్ఞ ఈ సంవత్సరం రాయల్ కామన్వెల్త్ సొసైటీ (RCS), పాఠశాలల కోసం ప్రపంచంలోనే అత్యంత పురాతన అంతర్జాతీయ రచనల పోటీ అయిన 'ది క్వీన్స్ కామన్వెల్త్ ఎస్సే కాంపిటీషన్ **(QCEC)** 2025' విజేతలలో ఒకరిగా ఎంపిక అవడం విశేషం. ఈమె తన కవిత్వం ద్వారా, విశ్వమానవాళి కి సంబంధించిన సంవేదనలతో తాదాత్మ్యాన్ని పొందుతుంది. వారి జీవితాలలో నిండిన దైనందిన భావావేశాల లయలను తన కవితలద్వారా స్పృశిస్తుంది. పియానో పట్టుకోని వేళలను ప్రపంచ పౌరుల సుఖదుఃఖాలను ప్రతిబింబించే కవితలను అల్లడానికి సమయాన్ని వినియోగిస్తుంది. పిన్న వయస్కురాలైనప్పటికీ ఈమె కవితా ధోరణులలో ఎలిజబెత్ లిమ్ మరియు ఆన్ లియాంగ్ వంటి రచయింతలచే పొందిన ప్రభావాలున్నాయి. మనోజ్ఞ రాసిన, బహుమతి గెలుచుకున్న 'ఇండియా టు మారిషష్ణ అనే కవిత, తన తల్లి నుండి వేరు చేయబడి, భారతదేశంలోని తన ఇంటి నుండి మారిషస్‌లోని ఒక ఎన్‌క్లోజర్‌కు తరలించబడిన ఒక చిన్న కోతి కథను చెబుతుంది.

# మేరీల్యాండ్‌లో మెరిసిన తెలుగు ఆణిముత్యాలు

అమెరికాలోని తెలుగు వారు అనేక రంగాల్లో దూసుకుపోతున్నారు. మేరీల్యాండ్‌లో తెలుగు బాలికలు టెక్నాలజీ సహాయంతో ఒక సమస్యకు పరిష్కారం కనిపెట్టి, ఫస్ట్ లెగో లీగ్ ఛాలెంజ్‌లో క్వాలిఫయర్ ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకున్నారు. సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథమెటిక్స్ (స్టెమ్)లో విద్యార్థుల మేధాశక్తిని, సాంకేతిక ప్రతిభను, సామాజిక బాధ్యతను గుర్తించేలా నిర్వహించే ఫస్ట్ లెగో లీగ్ ఛాలెంజ్‌లో ఆరుగురు తెలుగు బాలికల బృందం పాల్గొని, క్వాలిఫయర్ ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకుంది. తెలుగు విద్యార్థినులు హృతిక, సియోన, ప్రజ్ఞ, జాసు, ధృతి, లాస్య టెక్నోటియారాస్ పేరుతో బృందంగా ఏర్పడ్డారు. గత నాలుగు నెలలుగా నిరంతర శ్రమ, సాంకేతిక పరిజ్ఞానం, టీమ్ వర్క్‌ను జోడించి తమ ప్రాజెక్టును తీర్చిదిద్దారు. కేవలం రోబోలను తయారు చేయడమే కాకుండా, సమాజానికి ఉపయోగపడే ఒక వినూత్న పరిష్కారాన్ని వీరు కనుగొన్నారు. పాత భవనాల్లో ఉండే ఆస్బెస్టాస్ వల్ల కార్మికులకు కలిగే ఆరోగ్య ప్రమాదాలను ఈ బృందం గుర్తించింది. దానికి పరిష్కారంగా ఒక అత్యాధునిక రోబోటిక్ వ్యవస్థను ప్రతిపాదించింది. నిపుణుల సలహాలు తీసుకుంటూ, క్షేత్రస్థాయి పరిశోధనలు చేసి వీరు రూపొందించిన ఈ ఇన్నోవేషన్ ప్రాజెక్ట్ అందరి ప్రశంసలు అందుకుంది.



# లాస్ ఏంజెల్స్ తెలుగు అసోసియేషన్ (LATA)

## కార్యనిర్వాహక బృందం-ప్రమాణస్వీకారోత్సవం



లాస్ ఏంజెల్స్ తెలుగు అసోసియేషన్ (LATA) నూతన కార్యనిర్వాహక వర్గం, డైరెక్టర్ మండలి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం స్థానిక షిర్డీ సాయిబాబ మందిరంలో నిర్వహించారు. సుధీర్ పొత్తూరి, సురేష్ బాబు అంబటి నాయకత్వంలో ఈ కార్యవర్గం ఏర్పడింది. ఈ కార్యక్రమానికి స్థానిక తెలుగు వారు, స్వచ్ఛంద సేవకులు మరియు మిత్రులు హాజరై శుభాభినందనలు తెలియజేశారు. లాట స్వచ్ఛంధ సేవకులే ప్రముఖులుగా నిర్వహించబడుతున్న సంస్థ అని కార్యవర్గం తెలియచేసింది. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు మరియు సాంకేతిక శిక్షణ తరగతులను మరింత ఉత్సాహంతో ముందుకు తీసుకువెళతామని తెలిపారు. తెలుగు వారికిఎవరికైనా ప్రత్యేక సహాయం కావాలాలిసినవారు లాట కార్యవర్గాన్ని సంప్రదించగలరు. త్వరలో రాబోతున్న సంక్రాంతి సంబరాలను అత్యంత వైభవంగా నిర్వహించడానికి కార్యోన్ముఖులమయ్యామని, తెలుగువారందరు పాల్గొని మనసును రంజిపచేసే సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనాలని, ఇదే ప్రత్యేక ఆహ్వానం అని లాట కార్యనిర్వాహకులు తెలిపారు.

**లాట నూతన కార్యవర్గం:** అధ్యక్షలు: సుధీర్ పొత్తూరి, ఉపాధ్యక్షలు: చంద్రశేఖర్ గుత్తికొండ కార్యదర్శి: శ్రీకాంత్ వల్లభనేని, సంయుక్త కార్యదర్శి: విష్ణు యలమంచి, కోశాధికారి: సూర్య భమిడిపాటి, సంయుక్త కోశాధికారి: సుధా రాణి దావులూరి, సభ్యులు: అరుణ మధ్యానమ్, పృథ్వీష్ కాసుల.

**లాట డైరెక్టర్ మండలి:** చైర్మన్: సురేష్ బాబు అంబటి, సభ్యులు: అలేఖ్య గరికపర్తి, భార్గవి దేవిడి, హరిబాబు నేతి, నరేంద్ర కవర్తపు, ప్రతాప్ మేథరమిట్ట, ప్రతాప్ చెరుకూరి, శ్రీకాంత్ అమినేని, సునీల్ కుమార్ మల్లెల, ఉమ కాట్రు వెంకట క్రిష్ణ బోసం మరియు వెంకట పూసర్ల.



# ఘనంగా జరిగిన నెబ్రాస్కా తెలుగు సమితి (TSN) తొలి యువజన సదస్సు

నెబ్రాస్కా తెలుగు సమితి (టీఎస్ఎన్) ఆధ్వర్యంలో తొలి యువజన సదస్సును అత్యంత వైభవంగా నిర్వహించింది. పాఠశాల, నుంచి కాలేజీ వరకు అనేక మంది భారతీయ అమెరికన్ విద్యార్థులు ఈ సదస్సులో పాల్గొన్నారు. స్ఫూర్తిదాయక ప్రసంగాలు, మెంటార్‌షిప్, సాంస్కృతిక అనుబంధానికి ఈ కార్యక్రమం ఒక వేదికగా నిలిచింది. తెలుగు కమ్యూనిటీకి చెందిన పలువురు యువ నిపుణులు ఈ కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించారు. విద్యార్థులు తమ భారతీయ అమెరికన్ మూలాలను మర్చిపోకుండా, విద్య, వృత్తిపరమైన రంగాల్లో ఎలా రాణించాలనే అంశాలపై ఈ సదస్సు దృష్టి సారించింది. టీఎస్ఎన్ అధ్యక్షుడు కొల్లి ప్రసాద్ మాట్లాడుతూ కలిసి ఉండండి, మీ మూలాలను మర్చిపోకండి, అప్పుడు మీరు ఎప్పుడూ ఒంటరి వారు కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా డాక్టర్ గురుదత్ పెండ్యాల (యుఎన్ఎంసీ, అనస్థీషియాలజీ ప్రొఫెసర్), రెబెకా పాటర్ (యూనియన్ పసిఫిక్ లేబర్ రిలేషన్స్ మేనేజర్), కీనోట్ స్పీకర్ క్రాంతి ఆదిదం (టీఎస్ఎన్ వ్యవస్థాపక అధ్యక్షుడు) పాల్గొని ప్రసంగించారు. వ్యాపార వ్యూహాలు, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్అబశ్రీశ్రీ-అబశ్రీశ్రీపై విద్యార్థులకు క్రాంతి ఆదిదం దిశానిర్దేశం చేశారు. సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్, లా, బిజినెస్, మెడిసిన్, ఎంటర్‌టైన్‌మెంట్ రంగాలకు చెందిన యువ నిపుణులతో నిర్వహించిన ప్యానెల్ డిస్కషన్ ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కెరీర్ పరంగా ఎటువంటి నిర్ణయాలు తీసుకోవాలనే అంశంలో వారు ఇచ్చిన సలహాలు, సూచనలు, విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఒమాహాలో భారతీయ సమాజం నుండి ఈ సదస్సుకు అద్భుతమైన స్పందన లభించింది. చదువు, సంస్కృతికి మధ్య ఉన్న అంతరాన్ని ఈ సదస్సు భర్తీ చేసిందని ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశంసించారు. విద్యార్థులు తమ సాంస్కృతిక మూలాల పట్ల గర్వంతో, కొత్త ఉత్సాహంతో పాటు బలమైన కమ్యూనిటీ బంధాలతో ఈ సదస్సు నుంచి తిరిగి వెళ్లారు. యూత్ కమిటీ చైర్ క్రాంతి సుధ, కో-చైర్ వివేక్ పోషాల, సంఘం అధ్యక్షుడు కొల్లి ప్రసాద్‌తోపాటు ఇతర వాలంటీర్ల నాయకత్వంలో ఈ సదస్సు విజయవంతమైంది.

# న్యూజిలాండ్ తెలంగాణ సంఘం అధ్యక్షుడిగా చంద్రశేఖర్

## న్యూజిలాండ్‌లోని తెలంగాణ సంఘం (తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ న్యూజిలాండ్)



నూతన అధ్యక్షుడిగా కోడూరి చంద్రశేఖర్ వరుసగా రెండోసారి ఎన్నికయ్యారు. పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండల కేంద్రానికి చెందిన ఆయనను న్యూజిలాండ్‌లో జరిగిన సంఘం సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా బాల విశ్వనాథ్, కార్యవర్గ సభ్యులుగా బాలకుల్ల శైలజ, యాచమనేని విజేత, ఎర్ర మధుకుమార్, కావ్య, శశికాంత్, వర్ష, లింగం, స్వాతి, విజయ్ తదితరులు ఎన్నికయ్యారు. న్యూజిలాండ్‌లోని తెలంగాణ కుటుంబాలకు, ప్రవాస భారతీయుల కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటానని చంద్రశేఖర్ పేర్కొన్నారు.

# దుబాయ్‌లో ఎన్టీఆర్ సజీవ చరిత్ర పుస్తకావిష్కరణ



దుబాయ్‌లో నిర్వహించిన తెలుగు వారి ఆత్మీయ సమావేశంలో ఎన్టీఆర్ సజీవ చరిత్ర పుస్తకంతో పాటు దాని ఆడియో పుస్తకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు టి.డి. జనార్దన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ అపూర్వమైన వ్యక్తిత్వాన్ని స్మరిస్తూ, 1984 నాటి కీలక రాజకీయ పరిణామాలను వక్తలు గుర్తు చేసుకున్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని, పోరాట పటిమతో జీవితంలో ముందుకు సాగాలని వారు ఆకాంక్షంచారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు వచ్చిన సందర్భంగా అవార్డు లభించిన సందర్భంగా కేక్ కట్ చేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రవాసాంధ్ర వ్యాపారవేత్తలు నల్లూరి శేషయ్య, పీ.వి. రమణ మూర్తి, రవి గుత్తా, శ్రీనివాసరావు నార్ల ఆర్థికంగా అండగా నిలిచి సమర్థవంతంగా నిర్వహించారు. అలాగే ఎన్ఆర్ఐ టీడీపీ ఉ యూఏఈ కార్యవర్గానికి చెందిన అధ్యక్షులు విశ్వేశ్వరరావు మోతుకూరి, ఉపాధ్యక్షలు నిరంజన్ కాచర్ల, ప్రధాన కార్యదర్శి వాసు పొడిపి రెడ్డి, ట్రెజరర్ రాజా రవి కిరణ్ కోడి, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ హరి కల్లూరి, మీడియా కోఆర్డినేటర్ ప్రసాద్ దారపనేని, గల్ఫ్ కౌన్సిల్ సభ్యులు ఖాదర్ బాషా షేక్, సింగయ్య రామినేని, సురేంద్ర బెజవాడ, మధుసూధన్ తాళ్లూరి, మోహన్ మురళి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారు.

# సంక్రాంతికి భారీ చిత్రాల రిలీజ్‌లు...హిట్టయ్యే చిత్రాలు ఎన్ని?

టాలీవుడ్‌లో ఈసారి సంక్రాంతి చాలా డిఫరెంట్ గా ఉండబోతోంది. సంక్రాంతి కానుకగా విడుదలవుతున్న సినిమాలన్నీ కూడా వేటికవే డిఫరెంట్ జానర్స్. ఇక రాజాసాబ్ చిత్రంపై అటు అభిమానుల్లో, ఇటు ట్రేడ్ వర్గాల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సంక్రాంతికి ఐదు సినిమాలు రిలీజ్ అవ్వడం అన్నది రికార్డ్ అని చెప్పొచ్చు. ఐతే అన్ని సినిమాలు ఎంటర్టైన్మెంట్ బేస్ తోనే వస్తున్నాయి. సంక్రాంతికి ఎంచక్కా ఆడియన్స్ ని ఎంటర్టైన్ చేసి సక్సెస్ అందుకోవాలని చూస్తున్నారు. ఇక తెలుగు సినిమాల ప్రమోషన్స్ కూడా ఊపందుకుంటున్నాయి. రాబోయే వారం రోజులు సినిమాల రిలీజ్ లు, ప్రమోషన్స్ తో హడావిడి షురూ అవుతుంది.

సో ఈ సంక్రాంతికి ఐదు సినిమాలు ప్రేక్షకుల ముందుకు వస్తుండగా వాటిలో ఏ సినిమా ఎక్కువ ప్రేక్షకుల నుంచి అదిరిపోయే రెస్పాన్స్ తెచ్చుకుంటుంది అన్నది చూడాలి. గత నెల వరకు ఈ ఐదు సినిమాల్లో కనీసం ఒకటి రెండు అయినా వాయిదా పడే అవకాశాలు ఉన్నాయని అనుకున్నారు. కానీ ఐదు సినిమాలకు ఐదు సినిమాలు ఇప్పటికే సెన్సార్ క్లియరెన్స్ తెచ్చుకుని మరీ విడుదలకు సిద్ధంగా ఉన్నాయి.



'ది రాజాసాబ్ ' మూవి జనవరి 9న రిలీజ్ అవుతున్న సందర్భంగా ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో హీరో ప్రభాస్, హీరోయిన్స్ రిద్ది కుమార్, మాళవికా మోహన్, నిధి అగర్వాల్, దర్శకుడు మారుతి, నిర్మాత టి.జి విశ్వ ప్రసాద్

పాన్ ఇండియా స్టార్‌గా తిరుగులేని ఇమేజ్ సంపాదించుకున్న ప్రభాస్ నుంచి వస్తున్న ఈ హారర్ కామెడీ చిత్రం బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి వండర్స్ క్రియేట్ చేస్తుందో అని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. జనవరి నెలలో ముందుగా 'సంక్రాంతి 2026 సీజన్' ను ఘనంగా ప్రారంభిస్తూ రెబల్ స్టార్ ప్రభాస్, ప్రెస్టీజియస్ మూవీ 'ది రాజా సాబ్' థియేటర్లలోకి రానుంది. ఈ చిత్రాన్ని హారర్ కామెడీ జానర్ లో ఎవర్ గ్రీన్ మూవీగా నిలిచిపోయేలా తెరకెక్కిస్తున్నారు దర్శకుడు మారుతి. "రాజా సాబ్" సినిమాను భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్ తో అన్ కాంప్రమైజ్డ్ గా నిర్మిస్తున్నారు నిర్మాతలు టీజీ విశ్వప్రసాద్, ప్రభాస్ కొత్తగా కనిపించే పాత్రలో నటిస్తుండగా, కృతి ప్రసాద్. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ ఈ చిత్రంలో హీరోయిన్స్ గా నటిస్తున్నారు. సంక్రాంతి సందడిని రెట్టింపు చేసేందుకు జనవరి 9న "రాజా సాబ్" సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.తమన్ ఎస్ సంగీతం, కార్తిక్ పలని సినిమాటోగ్రఫీతో ది రాజా సాబ్ సంక్రాంతి సీజన్‌కు మంచి ఆరంభం ఇవ్వనుందని అంచనాలు ఉన్నాయి. సినిమాను మారుతి తెరకెక్కించగా.. ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ భారీ బడ్జెట్ తో నిర్మించారు. మొదట ఓ బడ్జెట్ అనుకోగా.. ఆ తర్వాత పెరిగిందట. దీంతో భారీ వ్యయంతో రూపొందించినట్లు తెలుస్తోంది. షూటింగ్ ఖర్చు, విజువల్ ఎఫెక్ట్స్, టెక్నికల్ వర్క్, రెమ్యూనరేషన్స్ కలిపి రూ.300 కోట్లకు పైగా బడ్జెట్ తో నిర్మించారని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ప్రభాస్ క్రేజ్, సినిమాపై ఉన్న బజ్ వల్ల డిస్ట్రిబ్యూషన్ రైట్స్ కు ఫుల్ డిమాండ్ ఏర్పడిందని, దీంతో పెద్ద నెంబర్ కే అమ్మినట్లు సమాచారం. అయితే ఇప్పుడు సినిమా హిట్ స్టేటస్ అందుకోవాలంటే ఎంత వసూలు చేయాలనేది సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఆ విషయంపై డిస్కస్ చేసుకుంటున్నారు. మూవీ బడ్జెట్ ను దృష్టిలో పెట్టుకుని చూస్తే.. థియేటర్లలో భారీ వసూళ్లు సాధించాల్సిన అవసరం ఉందని ట్రేడ్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. హిట్ గా నిలవాలంటే ప్రపంచవ్యాప్తంగా రూ.400 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్స్ సాధించాల్సి ఉంటుందని చెబుతున్నారు. ముఖ్యంగా తెలుగు మార్కెట్ లోనే రూ.300 కోట్ల గ్రాస్ వసూళ్లు రావాల్సి ఉందని లెక్కలు కడుతున్నారు. దీంతో అది భారీ టార్గెట్ అనే చెప్పాలి.

భోగి ముందురోజున జనవరి 12న మెగాస్టార్ చిరంజీవి -



'మన శంకర వర ప్రసాద్ గారు' మూవీ సంక్రాంతి కానుకగా ప్రపంచవ్యాప్తంగా జనవరి 12న విడుదల కానుంది. ఈ సందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు.

బ్లాక్‌బస్టర్ హిట్ మెషిన్‌అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో రూపొందిన ప్రెస్టీజియస్ మూవీ 'మన శంకర వరప్రసాద్ గారు' థియేటర్లలోకి రానున్నారు. సంక్రాంతికి సరైన మాస్-అండ్-ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ గా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా ఇప్పటికే భారీ అంచనాలను సృష్టిస్తోంది. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రంఅద్భుతమైన ప్రమోషనల్ కంటెంట్ తో సంచలనం సృష్టిస్తోంది. విక్టరీ వెంకటేష్ కీలకమైన ప్రత్యేక పాత్రలో నటిస్తున్న ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లపై నిర్మాతలు సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తుండగా, శ్రీమతి అర్చన సమర్పిస్తున్నారు. నయనతార, కేథరిన్ ట్రెసా కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రం యాక్షన్, రొమాన్స్, భావోద్వేగాలతో కూడిన పండుగ వినోదంగా తెరకెక్కుతోంది. ప్రస్తుతం నిర్మానంతర కార్యక్రమాలు జరుగుతున్నాయి. సంక్రాంతి పండుగ వాతావరణం, కుటుంబ బంధాలు, కడుపుబ్బా నవ్వించే కామెడీ సీన్స్ తో పాటు మెగాస్టార్ స్టైల్ కు తగ్గట్టు సరైన ఎలివేషన్లు సినిమాలో ఉండనున్నాయని మన శంకర వరప్రసాద్ గారు చిత్రబృందం చెబుతోంది. దీంతో అన్ని వర్గాల ప్రేక్షకులను థియేటర్లకు రప్పించగలదన్న నమ్మకం వ్యక్తమవుతోంది.

సంక్రాంతి రేసులో వినోదం, రొమాన్స్‌ను జోడిస్తూ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' అంటూ మాస్ మహారాజ రవితేజ కూడా ఈ పండగ లో పాలు పంచుకోబోతున్నాడు. కిషోర్ తిరుమల దర్శకత్వంలో రవితేజ పూర్తి స్థాయి ఎంటర్‌టైనింగ్ పాత్రలో కనిపించనున్నారు. ఆశికా రంగనాథ్, డింపుల్ హయతి హీరోయి-



న్లుగా నటిస్తున్న ఈ చిత్రంలో కుటుంబ భావోద్వేగాలు, హాస్యం ప్రధాన ఆకర్షణలు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నరు. సుధాకర్ చెరుకూరి ఎస్‌ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై నిర్మిస్తున్నఈ చిత్రం భోగి రోజున జనవరి 13న థియేటర్లలోకి రానుంది.

నారి నారి నడుమ మురారి ఇదే టైటిల్ తో సంక్రాంతి పండుగ



జరుపుకునే రోజు జనవరి 14న విడుదల అవుతుంది. ఈ చిత్రం ఒక రొమాంటిక్ ఎంటర్‌టైనర్. రామ్ అబ్బరాజు దర్శకత్వంలో శర్వానంద్, సాక్షి వైద్య, సంయుక్త ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. భాను బోగవరపు కథ, విశాల్ చంద్రశేఖర్ సంగీతంతో రూపొందిన ఈ చిత్రం సరదా పాత్రలతో పండుగకు తేలికపాటి వినోదాన్ని అందించనుంది. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించిన ఈ చిత్రం సంక్రాంతి రోజున ప్రేక్షకుల ముందుకు రానుంది.



సంక్రాంతి 2026 లైనప్‌లో మరో ఆకర్షణగా అనగనగా ఒక రాజు కూడా పండగ రోజునే జనవరి 14న విడుదల కానుంది. మారీ దర్శకత్వంలో నవీన్ పోలిశెట్టి కథానాయకుడిగా నటిస్తున్న ఈ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌లో మీనాక్షి చౌదరి హీరోయి-న్‌గా కనిపించనున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ నిర్మిస్తున్న ఈ చిత్రం చురుకైన హాస్యం, య-వతను ఆకట్టుకునే కథనంతో ప్రేక్షకులను అలరించనుంది. సంక్రాంతి సెలవుల్లో యువ ప్రేక్షకులను ప్రత్యేకంగా ఆకర్షించే చిత్రంగా ఇది నిలవనుందని భావిస్తున్నారు.




# అద్భుతమైన సౌకర్యాలతో ఆకట్టుకునేలా క్యాండూర్ క్రిసెంట్


గచ్చిబౌలిలోని పచ్చని పరిసరాల మధ్య కొలువుదీరిన క్యాండూర్ క్రిసెంట్ (Candeur Crescent), కొండాపూర్ మరియు శేరిలింగంపల్లి సమీపంలో లగ్జరీ 3BHK ఫ్లాట్ల అమ్మకానికి ఒక అద్భుతమైన చిరునామా.

రియల్ ఎస్టేట్ రంగంలో క్యాండూర్ బిల్డర్స్ అత్యంత విశ్వసనీయమైన అనుభవజ్ఞులైన బిల్డర్‌గా పేరుగాంచారు. అత్యుత్తమ ప్రమాణాలు, పారదర్శకత, నమ్మకం మరియు వినూత్నమైన డిజైన్లతో, హైదరాబాద్‌లోని పోటీతత్వ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో కాందూర్ బిల్డర్స్ ఒక అగ్రగామిగా ఎదిగారు. ఈ ప్రాజెక్టు మాత్రమే కాకుండా, వీరు నగరంలోని వివిధ ప్రాంతాల్లో అద్భుతమైన ప్రాజెక్టులను చేపట్టారు క్యాండూర్ క్లౌడ్ 9 పేరుతో మియాపూర్‌లో ఉన్న ఒక భారీ ప్రాజెక్ట్ చేపట్టారు. విశాలమైన గేటెడ్ కమ్యూనిటీ మరియు ఆధునిక వసతులకు ఇది పేరుగాంచింది.

**క్యాండూర్ క్రిసెంట్**

హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ రంగంలో ఎన్నో ప్రాజెక్టులతో ఎంతోమంది కస్టమర్లను ఆకట్టుకున్న క్యాండూర్ బిల్డర్స్ నేడు విలాసవంతమైన, సకలసౌకర్యాలతో కొండాపూర్, శేరిలింగంపల్లి సమీపంలో క్యాండూర్ క్రిసెంట్ పేరుతో ఓ ప్రాజెక్టును చేపట్టింది. లగ్జరీ 3 బెడ్ రూం ఫ్లాట్లకు ఒక అద్భుతమైన చిరునామాగా ఈ ప్రాజెక్టును తీర్చిదిద్దుతోంది. ప్రస్తుతం గచ్చిబౌలిలోని పచ్చని పరిసరాల మధ్య నిర్మితమవుతున్న క్యాండూర్ క్రిసెంట్, ఒక ప్రీమియం ప్రాజెక్ట్. ఇది కొండాపూర్ మరియు శేరిలింగంపల్లికి అత్యంత సమీపంలో ఉంటూ, విలాసవంతమైన మరియు ఉన్నతమైన



జీవనశైలి ఈ ప్రాజెక్టు అందిస్తుంది. లగ్జరీ అనే పదానికి కొత్త అర్థం చెబుతూ, కాందూర్ బిల్డర్స్ ఈ ప్రాజెక్ట్‌ను రూపొందించారు. ఈ ప్రాజెక్టు మొత్తం 5.5 ఎకరాల విస్తీర్ణంలో, 5 టవర్లతో నిర్మితమవుతోంది. ప్రతి టవర్‌కు 50 అంతస్తులు ఉన్నాయి. ప్రతి అంతస్తుకు కేవలం 5 యూనిట్లు మరియు 4 కార్నర్ ఇళ్లు ఉండటం వల్ల, మీకు పూర్తి ప్రైవసీ మరియు సహజమైన గాలి, వెలుతురు లభిస్తాయి. అమ్మకానికి సిద్ధంగా ఉన్న విశాలమైన 3 బెడ్ రూం ఫ్లాట్లు, అత్యాధునిక సౌకర్యాలతో నివసించాలనుకునేవారికి ఉపయోగంగా ఉ ంటుంది. రోజువారీ జీవితంలో అవసరమయ్యే అన్ని వసతులు ఇక్కడ కనిపిస్తాయి.



**ప్రాజెక్ట్ ముఖ్యాంశాలు**

**మొత్తం విస్తీర్ణం:** సుమారు 5.86 ఎకరాలు.

**అంతస్తులు:** 50 అంతస్తులు

**ఫ్లాట్ రకం:** కేవలం 3 బెడ్ రూం లగ్జరీ అపార్ట్‌మెంట్‌లు.

**ఫ్లాట్ సైజులు:** 1824 - 2656 SQ.FT

అన్ని ఫ్లాట్స్ కు EV ఛార్జింగ్ పాయింట్స్

త్వరలో ఫ్లాట్స్ హ్యాండ్ఓవర్

**క్లబ్ హౌస్ సౌకర్యాలు:**

- 62,000 SQ.FT
- టేబుల్ టెన్నిస్
- బిలియర్డ్స్
- యోగా రూమ్
- స్టీమ్ మరియు సవనా రూమ్
- రెస్టారెంట్ కాన్ఫరెన్స్ హాలు
- జిమ్
- హోం థియేటర్
- బార్బిక్యూ జోన్
- ఇండోర్ స్విమ్మింగ్ పూల్
- స్పా మరియు సెలూన్
- వర్క్ స్టేషన్
- గ్రాండ్ ఎంట్రన్స్
- ఏరోబిక్ మరియు డాన్స్ రూమ్

**ఎన్నో సౌకర్యాలు :**

**మున్సిపల్ నీటి సరఫరా:** మంజీరా/కృష్ణా నీటి కనెక్షన్.

**క్రీడలు:** బ్యాడ్మింటన్ కోర్ట్, స్క్వాష్ కోర్ట్, జిమ్నాసియం. బాస్కెట్ బాల్ కోర్టు, సైక్లింగ్ ట్రాక్, లాన్, పైలాన్స్, ఫ్లవర్ గార్డెన్, ఔట్ డోర్ జిమ్, ఫార్మసీ,

**వినోదం:** రూఫ్ టాప్ పూల్, చిల్డ్రన్ ప్లే ఏరియా, మల్టీపర్పస్ హాల్.

**భద్రత:** 24/7 సిసిటివి నిఘా మరియు సెక్యూరిటీ.

**ముఖ్యమైన లొకేషన్ వివరాలు**

**లింగంపల్లి రైల్వే స్టేషన్:** 1 నిమిషం ప్రయాణం.

**సిటిజన్స్ హాస్పిటల్:** 5 నిమిషాల దూరం.

**యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్:** 10 నిమిషాల దూరం.

**ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్/గచ్చిబౌలి:** 15-20 నిమిషాల ప్రయాణం.

ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఇతర వివరాలకు సంప్రదించండి.


Survey No. 106, 107, Next to Sancta Maria International School, Lingampally, Hyderabad, India, 500019.
Mobile: 79975 55555
http://www.candeurcrescent.com


# WHY GACHIBOWLI?

ASBL LOFT

LUXURY 3 BHKs AT ₹ 1.94 Cr


## Property Rates in Financial District, Gachibowli have increased by **54% in the last 5 years.**




Growing IT hub in Gachibowli fuels employment growth, driving demand for residential housing.

Gachibowli property rates show a significant rise recently, good for resale and rental opportunities






080 471 09111

https://asbl.in/loft TS RERA: P02400006761


WHAT MAKES ASBL LOFT
'BEST-IN-THE-SEGMENT'
ASBL LOFT
Massive
55,000 sq. ft.
with World-Class Amenities
HIGHEST in the segment
CEILING HEIGHT
BIGGEST in the segment
LIVING ROOM
ROOM-SIZED
balcony
Scan for Website
080 471 09111
https://asbl.in/loft
TS RERA: P02400006761